




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ









| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 107 | ది. 28-7-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 107 | Date : 28-7-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |






కుమారుడు : సి సంజీవ్ బాబా - కోడలు : శ్రీమతి దీప్తి

కుమార్తె : డా. కట్టా హాసిని - అల్లుడు : డా. వెంకట్

మరియు మనమళ్ళు

బంధుమిత్రులు

## పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవకే మా మహాసంకల్పం

**-మాజీ ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు**



**విస్సన్నపేట,జూలై 27 (వార్తాప్రభ) :** రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేసే లక్ష్యంగా ప్రజల మధ్యన ఉండేందుకు తాము మహా సంకల్పం చేసుకున్నామని మాజీ ఎంపీపీ పి ఎం వనజాక్షి రాజేష్ దంపతులు మీడియా సమావేశంలో తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీ పెద్దల ఆశీస్సులతో జనరంజకంగా సేవలు అందించామని చెప్పారు. ఇందిరా నగర్ ఏరియాలో కాలనీ ముఖద్వారం వద్ద గోతులు పడటంతో వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ప్రమాదాలు నివారించే లక్ష్యంగా సిసి రోడ్లు రిపేర్ చేసినట్లు వారు తెలియజేశారు. ఏ దేవుడు వరమిస్తాడో తెలియని సమయంలో మాజీ వార్డ్ మెంబర్ అయిన రాజేష్ రిపేర్ కు చేయూత ఇవ్వటం పట్ల సర్వత హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గన్నవరం రైతు మార్కెట్ నూతన ఎస్టేట్ అధికారిగా షేక్ అమీర్ బాధ్యతల స్వీకారం



**గన్నవరం,జూలై 27 (వార్తాప్రభ) :** గన్నవరం రైతు మార్కెట్ నూతన ఎస్టేట్ అధికారిగా షేక్ అమీర్ బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు గుడివాడ నుంచి బదిలీపై గన్నవరానికి వచ్చారు. ఇప్పటివరకు గన్నవరం రైతు మార్కెట్ ఎస్టేట్ అధికారిగా పనిచేసిన బి. శ్రీనివాసరావు చల్లపల్లికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం షేక్ అమీర్ మాట్లాడుతూ, గన్నవరం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రైతు మార్కెట్ పరిధిలో ఎలాంటి అవకతవకలు లేదా అక్రమాలు జరిగినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా పనిచేస్తూ పారదర్శకంగా, నిబద్ధతతో సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## రైతన్నలకు మరపురాని మరువలేని మహోన్నతవరం

**-ఆంధ్ర కేసరి ఎఫ్ పి ఓ సీసీ కంచర్ల రమేష్**




**విస్సన్నపేట,జూలై 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఆంధ్ర కేసరి ఎఫ్ పి ఓ పరిధిలో కష్టమ్ హైరింగ్ సెంటర్ ను ప్రారంభించేందుకు మంగళవారం ఉదయం తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు రానున్నట్లు ఆంధ్ర కేసరి ఎఫ్ పి ఓ సిసి కంచర్ల రమేష్ తెలియజేశారు. రైతన్న వ్యవసాయం కు సంబంధించి టాక్టరు ట్రక్కు వీటితోపాటు ఇతర పనిముట్లు కూడా అద్దెకు ఇవ్వటం జరుగుతుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అందుబాటులో ఉన్న ఈ సువర్ణ అవకాశాన్ని రైతన్నలు ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## భారతదేశపు మిస్సైల్ మెన్ మన అబుల్ కలాంజీ



**విస్సన్నపేట,జూలై 27 (వార్తాప్రభ) :** స్థానిక వైసీపీ మండల కార్యాలయంలో భారతదేశపు మిస్సైల్ మెన్ గా పేరు తెచ్చుకున్న దివంగత మాజీ రాష్ట్రపతి అబుల్ కలాం జులై 27వ తేదీ 20 15 సంవత్సరంలో శివ ఐక్యం చెందినట్లు వైసిపి నాయకులు తెలియజేశారు. ఆయన బాలిస్టిక్ షెఫర్డ్ క్షిపణి ప్రయోగ వాహన సాంకేతిక అభివృద్ధికి కృషి చేశారని 1998 సంవత్సరంలో భారత దేశ పోక్రాన్ టు అను పరీక్షలలో కీలకమైన సంస్థగత సాంకేతిక రాజకీయ పాత్ర పోషించారని చెప్పారు. భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డుతో పాటు అనేక ప్రతిష్టాత్మకమైన అవార్డులను ఆయన అందుకున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, ఎంపీపీ గద్దల మల్లయ్య, జిల్లా నాయకులు ప్రకాష్, లాలయ్య, జయరాజు జయకర్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సానం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రివ్యూ మీటింగ్ నిర్వహించిన ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,జూలై 27 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిశుద్ధ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీడీవో చిన్న రాట్నాలు సచివాలయ ఉద్యోగులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు మరియు విబిజీ రాంజీ పథకం ద్వారా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో ఫల పుష్ప ఔషధ మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించవలసిందిగా ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు పాఠశాలలు, పశువుల బంధిల దొడ్లు తదితరాలను రికార్డులను పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్ పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ వాటా కింద చెల్లించాల్సిన సొమ్ము సిఎస్ఆర్ ఫండ్ నుండి జమ చేయాలి

## జిల్లా కలెక్టర్ లక్ష్మీషా సానుకూల స్పందన



**విజయవాడ,జూలై 27 (వార్తాప్రభ) :** జర్నలిస్ట్ హెల్త్ కార్డ్ కు జర్నలిస్టులు చెల్లించ వలసిన 1250 రుపాయలను సిఎస్ ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటి )ద్వారా చెల్లించాలని కోరుతూ జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషాకు వినతి పత్రం సమర్పించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ కార్డు కలిగిన జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణకు జర్నలిస్టు హెల్త్‌కార్డు పథకం తీసుకువచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా అమలులో ఉన్న ఈ పథకాన్ని ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) కూడా పొడిగిస్తున్నట్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్కీము క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1250 రూపాయలు భరించగా, మిగిలిన 1250 రూపాయలు జర్నలిస్టు వాటా క్రింద చెల్లించాల్సి ఉంటుందిని జర్నలిస్టులు చెల్లించాల్సిన కొద్దిపాటి సొమ్మును కూడా చాలా మంది జర్నలిస్టులు చెల్లించలేని దుస్థితిలో ఉన్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 1200 మంది జర్నలి స్టులు అక్రిడిటేషన్ కార్డులు కలిగిఉన్నారని వీరిలో మెజార్టీ జర్నలి స్టులు 1250 రూపాయలు చెల్లించలేక జర్నలిస్టు హెల్త్‌కార్డును పొడిగించుకోలేకున్నారని తెలిపారు. జర్నలిస్టు హెల్త్‌కార్డు పొడిగింపుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నాలుగు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకు తక్కువ సంఖ్యలోనే హెల్త్‌కార్డు పొడిగింపుకు సొమ్ములు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారని అత్యధిక జర్నలిస్టులు 1250 రూపాయలు చెల్లించలేక అలాగే ఉండిపోయారని కలెక్టర్ కు తెలిపారు. రేపు జర్నలిస్టు కుటుంబాలకు ఏదైనా విపత్తు/ అనారోగ్యం సంభవిస్తే ఆదుకునేందుకు ఈ కార్డు కూడా అందుబాటులో ఉండదని అందువల్ల జర్నలిస్టు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదము ందని జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఎన్టీఆర్ జిల్లాకు వచ్చిన సిఎస్ఆర్ ఫండ్స్ నుండి నిధులను జర్నలిస్టుల వాటా క్రింద చెల్లించాల్సిన 1250 రూపాయలకు చెల్లించాలని కలెక్టర్ ను కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా విశాఖపట్నం జిల్లాలో సి ఎస్ ఆర్ ఫండ్స్ అనగా - కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి నుండి జిల్లా కలెక్టర్ నిధులు విడుదల చేసి జర్నలిస్టులకు హెల్త్‌కార్డుకు జమచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మన జిల్లాలో కూడా సిఎస్ఆర్ ఫండ్స్ నుండి ఎన్టీఆర్ జిల్లాలోని జర్నలిస్టులకు హెల్త్‌కార్డుకు సొమ్ములు చెల్లించి జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.అందుకు జిల్లా కలెక్టర్ లక్ష్మీషా స్పందిస్తు వైజాగ్ నుండి సమాచారం సేకరించి ఆర్జిని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు,కస్తాల నమ్మయ్య,చిన్న పత్రికల సంపాదకుల సంఘ అధ్యక్షులు ప్రసాద్ ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత తలచుకుంటే ప్రభుత్వాలను గద్దెదించగలవు

## జై భీమ్ భారత్ పార్టీ నేత జగ్గరపు మల్లికార్జున



**కాకినాడ,జూలై 27 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా యువత చేపట్టిన పోరాటంతో కేంద్ర మంత్రితో రాజీనామా చేయించవచ్చని నిరూపితమైందని జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనుభవజ్ఞులు జగ్గరపు మల్లికార్జున పేర్కొన్నారు. ఢిల్లీ నడిబొడ్డున జరిగిన ఈ చారిత్రాత్మక పోరాటాన్ని పార్టీ తరపున ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా జగ్గరపు మల్లికార్జున్ మాట్లాడుతూ యువత తలచుకుంటే రాష్ట్రంలోనైనా, దేశంలోనైనా ఎవరినైనా గద్దె దించగలమనే సత్యాన్ని ఈ ఉద్యమం రుజువు చేసిందని ఆయన తెలిపారు. దేశం, ప్రపంచం చూసేలా ఇంత పెద్దఉద్యమం జరుగుతున్నప్పటికీ మిగతా రాజకీయ నాయకుల గొంతులు మూగపోవడంపై విమర్శలు గుప్పించారు. గత 6 సంవత్సరాల నీట్ పరీక్ష రికార్డులను పరిశీలిస్తే సుమారు 93 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం అత్యంత ఆవేదనకరమని పేర్కొన్నారు. 2026 సంవత్సరంలో విద్యార్థులు పోరాడి సాధించిన విజయాన్ని, ఆ చనిపోయిన 93 మంది విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇది కేవలం నీట్ ఉద్యమం కాదని, జై భీమ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న యువత ఉద్యమమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాలో పార్టీ అధ్యక్షులు జడా శ్రావణ్ కుమార్ 3-4 రోజులు ప్రత్యక్షంగా పాల్గొని విద్యార్థులకు భరోసానివ్వడం అభినందనీయమన్నారు. రాహుల్ గాంధీ, సీజేపీ నాయకులు, నిరాహార దీక్ష చేసిన పెద్దలు, ఆజాద్ తదితరులందరికీ పార్టీ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేశవ్యాప్తంగా సుమారు 270 పోటీ పరీక్షలను కేంద్రం నిర్వహించిందని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా సుమారు 12 కోట్ల 60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారని వెల్లడించారు. ప్రభుత్వాల వైఖరిపై నిలదీత: కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరమై రోడ్లెక్కి పోరాడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత ఆలస్యం చేయడం తగదన్నారు. ప్రజలు ఉద్యమించకపోతే ప్రభుత్వాలు స్పందించవని హెచ్చరించారు. దేశంలో సుమారు 30 రకాల పరీక్షల వ్యవస్థలు ఉండగా, కేవలం 25 రకాల పరీక్షలను మాత్రమే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' నిర్వహిస్తోందని పేర్కొన్నారు.?ప్రపంచ స్థాయిలో రెండో స్థానం: చైనా తర్వాత ప్రపంచంలోనే రెండవ అత్యధిక పరీక్షా కేంద్రంగా, అతిపెద్ద పరీక్షా నిర్వహణ సంస్థగా ఎన్ టి ఎ నిలిచింది.? కేవలం 221 మంది ఉద్యోగులతో కోట్ల మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తుండటం వల్లనే లీకులు, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఇంజనీరింగ్ (జీజుజు), యూనివర్సిటీ ప్రవేశాలు, యుజిసి నెట్ , ఐసిఎఆర్ ప్రొఫెసర్ల పరీక్షలు, సైనిక్, నావిక్ స్కూల్స్ వంటి ముఖ్యమైన పరీక్షలన్నీ ఎన్ టి ఎ చేతుల్లోనే ఉన్నాయి.నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షా పేపర్లు లీక్ కావడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కష్టం వృధా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పేపర్ లీక్ కాలేదని,ఎవరో డబ్బుల కోసం అమ్ముకున్నారంటూ కొందరు ఎంపీలు బాధ్యతారహితంగా మాట్లాడటం సరైనది కాదన్నారు. మే 12న ప్రారంభం కావాల్సిన ఉద్యమం కోసం,మే 3నే పరీక్షలు నిర్వహించినప్పటికీ, అవి మే 12న రద్దు చేయబడ్డాయి. ఢిల్లీ నడిబొడ్డున విద్యార్థులు చేసిన ఆందోళన ఫలితంగా జూలై 25న ఒక కేంద్ర మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు.?ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉదయ్ శ్రీనివాస్ (ఎంపీ) వంటి పలువురు ప్రముఖుల విద్యా అర్హతలను ప్రస్తావించారు. అసలు మీకున్న అర్హత ఏమిటి ఒకరేమో పదో తరగతి అయితే మరొకరి ఇంటర్మీడియట్ ఇది వీళ్లు మనల్ని పరిపాలిస్తున్నారు.విద్యార్థుల కష్టాలు, పోటీ పరీక్షల ఇబ్బందులు వీరికి తెలుసా అని ప్రశ్నించారు. కేవలం ఎన్నికల కోసమే కాకుండా,యువత తలుచుకుంటే కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు సైతం గద్దె దిగే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటించాలని,తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ యువత ఐక్యంగా పోరాడాలని జగ్గరపు మల్లికార్జున పిలుపునిచ్చారు.

## ఇంటింటికి తెలుగుదేశం -- సంక్షేమానికి శ్రీకారం కార్యక్రమం ఘన విజయం



**తిరువూరు,జూలై 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ కొలికిపూడి శ్రీనివాస ఆధ్వర్యంలో "ఇంటింటికి తెలుగుదేశం -- సంక్షేమానికి శ్రీకారం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలు, కాలనీలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాస మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రూపొందించిన సమాచార కరపత్రాలను ప్రజలకు అందజేసి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే గ్రామాల్లో మౌలిక వసతులు, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి అంశాలపై స్థానికుల అభిప్రాయాలను తెలుసుకొని, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, యువత, రైతులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలు, సూచనలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి విజయవంతం చెయ్యాలి అని ఎమ్మెల్యే తెలియజేశారు

## ఏలూరు జిల్లా యోగాసన భారత్ యోగా ఛాంపియన్‌షిప్‌లో ఆర్జీయూకేటీ (ఐఐఐటీ) విద్యార్థుల సత్తా - 9 స్వర్ణ, 4 రజత పతకాలతో ఘన విజయం



**నూజివీడు,జూలై 27 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లాలో జూలై 26, 2026న నిర్వహించిన ఏలూరు జిల్లా యోగాసన భారత్ యోగా ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో ఆర్జీయూకేటీ నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి మొత్తం 9 స్వర్ణ పతకాలు, 4 రజత పతకాలు సాధించి విశ్వవిద్యాలయానికి మరోసారి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన యోగా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కఠినమైన పోటీని ఎదుర్కొంటూ ఆర్జీయూకేటీ విద్యార్థులు ఆర్టిస్టిక్ సోలో, ఆర్టిస్టిక్ పెయిర్, రిథమిక్ పెయిర్, ట్రెడిషనల్ యోగాసన విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో డి. దేవిశ్రీ -- 2 స్వర్ణ పతకాలు (ఆర్టిస్టిక్ సోలో, రిథమిక్ పెయిర్), జి. గీతిక -- 1 స్వర్ణ పతకం (రిథమిక్ పెయిర్), కె. భావన -- 1 స్వర్ణ పతకం (ఆర్టిస్టిక్ పెయిర్), బి. భావన -- 1 స్వర్ణ పతకం (ఆర్టిస్టిక్ పెయిర్), ఎన్. చరణ్ -- 1 స్వర్ణ పతకం (ట్రెడిషనల్), బి. ముకేశ్ -- 1 స్వర్ణ పతకం (ట్రెడిషనల్), డి. యుగంధర్ -- 2 స్వర్ణ పతకాలు (ఆర్టిస్టిక్ పెయిర్, రిథమిక్ పెయిర్), డి. దామోదర్ -- 1 స్వర్ణ పతకం (ఆర్టిస్టిక్ పెయిర్), ఎం. దివాకర్ -- 1 స్వర్ణ పతకం (రిథమిక్ పెయిర్) సాధించారు. కె. హరిత -- 1 రజత పతకం (ట్రెడిషనల్), జి. యమున -- 1 రజత పతకం (ఆర్టిస్టిక్ సోలో), వై. స్పందన -- 1 రజత పతకం (ఆర్టిస్టిక్ పెయిర్), పి. తనూష -- 1 రజత పతకం (ఆర్టిస్టిక్ పెయిర్) అనే విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించి రజత పతకం సాధించారు. ఈ విజయంపై ఆర్జీయూకేటీ ఉపకులపతి మరియు నూజివీడు క్యాంపస్ ఇంచార్జ్ డైరెక్టర్ ఆచార్య మద్దాలి లక్ష్మీ నారాయణరావు హర్షం వ్యక్తం చేస్తూ "యోగా శిక్షకులు అందించిన శిక్షణ, విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలోనూ ఇలాగే ప్రతిభను కనపర్చి మరిన్ని పతకాలు సాధించాలని" విద్యార్థులకు సూచిస్తూ వారికి చక్కటి తర్ఫీదు అందించి విజేతలుగా నిలిపిన యోగా అధ్యాపకులు చంద్రశేఖర్ ను అభినందించారు. ఈ సందర్భంగా అకడమిక్ డీన్ డా. చిరంజీవి, పరిపాలనాధికారి డా. లక్ష్మణరావుతో పాటు ఇతర అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ యోగాసన పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆర్జీయూకేటీకి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ఆర్జీయూకేటీ విద్యార్థులు రాణిస్తున్నారనడానికి ఈ విజయం మరో నిదర్శనంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

## శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ బోనాల సంబరాలు

**● బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపు**





**హైదరాబాద్, జూలై 27 (వార్తాప్రభ) :** ఆగస్ట్ 9వ తేదీన గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివాలయంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా సంబరాలు అంబరాన్ని తాకే విధంగా నిర్వహిద్దామని కాలనీ ప్రజలకు కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రతి యేటా సంబరంగా జరుపుకునే బోనాల పండుగను ఈసారి కాలనీ ప్రజలు బంధుమిత్రులతో పోతరాజుల విన్యాసాలతో ఒగ్గు కళాకారుల డోలు బ్యాండ్ మేళం ఆటపాటలతో ఆనందంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించుదామని, మరింత ఉత్సాహవంతంగా హాజరై ఇంటికొక్క రెండు బోనం లు చొప్పున తీసుకొచ్చి శ్రీశ్రీశ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ ఆ దేవతలు ఆశీస్సులు గైకొనాలని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు సమావేశంలో కే నరసింహ యాదవ్, తెలుగు సుభాష్ ముదిరాజ్,రవి నాయక్, కుమార్ నాయక్, అన్నదొర, సత్తెమ్మ, చిట్టెమ్మలాల్ రెడ్డి, శారద, వెంకన్న, సందీప్,కాలనీ పెద్దలు, మహిళా సోదరులను యువజన నాయకులు సమావేశంలో పాల్గొని బోనాల పండుగ తేదీని ఖరారు చేశారు..

## కోడూరు లో అంగరంగ వైభవంగా అమ్మవారికి సారె



**కోడూరు,జూలై 27 (వార్తాప్రభ) :** కోడూరు మండలం కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ గంగానమ్మ అమ్మవారికి కోడూరు తూర్పు వైపు నుంచి విశ్వహిందూ పరిషత్ హిందూ బంధువులు భక్తుల ఆధ్వర్యంలో... ఆషాడ మాసం సందర్భంగా కోడూరు గ్రామ దేవత శ్రీ గంగానమ్మ అమ్మవారికి ఆషాడ సారే సమర్పించినారు అవనిగడ్డ ప్రఖండ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి పూతబోయిన వెంకట సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అవనిగడ్డ ప్రఖండ అధ్యక్షులు కమ్మిలి సుబ్రహ్మణ్యం, ప్రాంత సమరత సహ ప్రముఖ్ లింగం బసవ శంకర్రావు కోడూరు మండల హిందూ ధార్మిక సంఘాల సమన్వయకర్త అజాతశత్రువు హిందూ బంధువులు...అన్నం యోగానద్ కోడూరు అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ బడే భావన్నారాయణ ఇంకొల్లు అశోక్ మహారాజ్ అవనిగడ్డ ఖండ అధ్యక్షులు... గరిగిపాటి హరిబాబు నాగాయలంక ఖండ అధ్యక్షులు లంకె వర్మ, కోడూరు ఖండ ఉపాధ్యక్షులు కాగిత నాగేశ్వరరావు చిట్టిప్రోలు సుబ్రహ్మణ్యేశ్వర రావు స్వతంత్ర పురం గ్రామ విహెచ్పి అధ్యక్షులు.. పసుపులేటి శ్రీనివాసరావు ఇస్మాయిల్ బేక్ పేట గ్రామ విహెచ్పి అధ్యక్షులు... కాలారి శ్రీమన్నారాయణ దింటిమెరక గ్రామ విహెచ్పి అధ్యక్షులు... లంకే నాగేశ్వరరావు విశ్వనాథపల్లి గ్రామ విహెచ్పి అధ్యక్షులు కొండవీటి సుబ్రహ్మణ్యం మరియు విహెచ్పి సభ్యులు భజన కళాకారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవి గా పార్వతి దేవి



**పల్నాడు, జూలై 27 (వార్తాప్రభ) :** నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం గ్రామంలో ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత ఓంకారేశ్వర స్వామి వారి ఆలయం లో పార్వతి దేవి కి అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారిని శాకాంబరీ దేవి గా అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్చేవహించారు, సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నిర్వహించిన కార్యక్రమం లో గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల నుండి భక్తులు హాజరయ్యారు, అనంతరం భక్తుల కు ప్రసాదం పంపిణీ చేశారు. అమ్మవారి అలంకరణ కార్యక్రమం లో ఆలయ పూజారి పేటేటి కృష్ణ, వివేక్ లు పాల్గొనగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన లయన్స్ చైర్మన్‌గా నవాబు ప్రమాణ స్వీకారం...



**గుడ్లవల్లేరు,జూలై 27 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతన క్లబ్ చైర్మన్‌గా కల్యాణపు నవాబు, కార్యదర్శిగా పి.విశ్వేశ్వరరావు, కోశాధికారిగా ఈదా కొండయ్యతో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సేవా కార్యక్రమాలను చేపట్టారు. లయన్స్ జిల్లా సలహాదారు కొసరాజు బాపయ్యచౌదరి(చిట్టిబాబు), గుడ్లవల్లేరు ఏఎంసీ అధ్యక్షుడు పొట్లూరి రవికుమార్, టీడీపీ మండలాధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు

మేరు నగధీరుడు...
నగుమోము చంద్రుడు..
మా పెద్దలు, తెలుగు రాష్ట్రాలలో
ప్రముఖ హైకోర్టు అడ్వకేట్
శ్రీ సి.శ్రీనివాస్ బాబా గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు..

వీర్ల శ్రీరామ్ యాదవ్
జర్నలిస్ట్, విజయవాడ



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ





## జన్మదిన శుభాకాంక్షలు

మా పెద్దలు, స్నేహశీలి,
ప్రముఖ హైకోర్టు అడ్వకేట్
శ్రీ సి.శ్రీనివాస్ బాబా గారికి
హార్దిక జన్మదిన శుభాకాంక్షలు..

పెద్ది బోయిన
శ్రీనివాస్ యాదవ్
రాష్ట్ర జనరల్ సెక్రెటరీ
అఖిల భారత యాదవ మహాసభ ఏ.పి.



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 107 | ది. 28-7-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 107 | Date : 28-7-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


# వైభవంగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం

## ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

- ప్రధాని మోదీకి థింసా, కూచిపూడి నృత్యాలతో ఘన స్వాగతం
- ఉత్తరాంధ్రకు గర్వకారణంగా అల్లూరి అంతర్జాతీయ విమానాశ్రయం
- ఏఎస్ఆర్ ఎయిర్ పోర్టుపై ప్రతీ ఇంటికీ చేరేలా విస్తృత ప్రచారం



**అమరావతి,జూలై 27 (వార్తాప్రభ) :** ప్రధాని మోదీ చేతుల మీదుగా జరిగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆగస్ట్ 1న ప్రారంభం అవుతున్న అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఉత్తరాంధ్ర ప్రగతిలో కీలక మైలురాయి అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభంతో రాష్ట్ర విమానయాన రంగంలో నూతన శకం ప్రారంభం అవుతుందని సీఎం స్పష్టం చేశారు. ఆధునిక వసతులతో రూపుదిద్దుకున్న ఈ విమానాశ్రయం ఈ ప్రాంతంలో ప్రయాణ సౌకర్యాలతో పాటు ఉపాధి, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలకు ఊతం ఇస్తుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రతో పాటు తెలుగు జాతికి గర్వకారణంగా మారనున్న విమానాశ్రయం ప్రారంభించేందుకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రధాని మోదీకి గిరిజన సంప్రదాయ నృత్యం థింసా, కూచిపూడి నృత్యంతో స్వాగతం పలకాలని అధికారులకు సీఎం సూచించారు. గిన్నిస్ రికార్డు సృష్టించేలా ఎక్కువ మందితో థింసా నృత్య ప్రదర్శన ఉండాలని స్పష్టం చేశారు. అలాగే అరకు కాఫీ సహా స్థానిక పర్యాటకానికి బ్రాండింగ్ జరుగుతుందన్నారు.

**ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు విస్తృత ప్రచారం..** ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు థీమ్ తో విమానాశ్రయం గురించి ప్రతీ ఇంటా చర్చ జరిగేలా విస్తృత ప్రచారం జరగాలని.. మహిళలు, యువత, పాఠశాల విద్యార్థులు ఇలా వివిధ వర్గాలకు చేరువయ్యేలా వేర్వేరు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అవుట్ రీజ్ కార్యక్రమాలు, క్విజ్, ఉపన్యాస పోటీలు, ఫ్లాష్ మాబ్ లు, డ్రోన్ షోలను నిర్వహించాలన్నారు. స్థానిక పారిశ్రామిక వేత్తలతోనూ రౌండ్ టేబుల్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు థీమ్‌తో 3-5కే రన్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారిని కూడా విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీక్షించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా చూడాలని సూచించారు. మరోవైపు విమానాశ్రయం టెర్మినల్ భవనం ప్రారంభించిన అనంతరం ఇంధన, ఉపరితల రవాణా మంత్రిత్వశాఖలకు చెందిన రూ.18 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తారని అధికారులు వివరించారు.

**2.30 గంటల పాటు భోగాపురంలో ప్రధాని పర్యటన..** ఆగస్టు 1 తేదీ ఉదయం 10.45 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు ప్రధాని మోదీ చేరుకుంటారు. విమానాశ్రయంలో ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబులు స్వాగతం పలకనున్నారు. 10.58 గంటలకు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు. అనంతరం సీఎం, గవర్నర్ తదితరులతో కలిసి ప్రధాని మోదీ టెర్మినల్ భవనాన్ని పరిశీలించనున్నారు. అక్కడి నుంచి బహిరంగ సభా వేదికకు ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించనున్న ప్రధాని మోదీకి 13,500 మందికి పైగా గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ గిరిజన థింసా నృత్యంతో ఘన స్వాగతం పలకనున్నారు. 11.30 నుంచి 12.55 గంటల వరకూ బహిరంగ సభలో పాల్గొని, అనంతరం ప్రధాని 1.10 గంటలకు ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు.

# ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలి

## ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి,జూలై 27 (వార్తాప్రభ) :** ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్ నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు... రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను రైతులకు వివరించడంతోపాటు.. ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. దీని నిమిత్తం క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనేదానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరును చదివి వినిపించినప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. రంపచోడవరంలో విద్యార్థి శివాని ఆత్మహత్య చేసుకున్న ఘటనను సీఎం చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించారు. చదువులో టాపర్ అయిన శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సీఎంకు వివరించారు. మానసిన పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతో పాటు... టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# సామాన్యుడికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- బీపీటీ సూపర్ ఫైన్ కేజీ రూ.52, పచ్చి బియ్యం రూ.50లకు అందజేయడంతో సామాన్యుడికి ఊరట
- ఆగస్టు 1 నుంచి ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ, జూలై 27 (వార్తాప్రభ) :** 'కూటమి ప్రభుత్వం సామాన్యుడికి అండగా నిలుస్తుందని చాటి చెప్పేలా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినది. బహిరంగ మార్కెట్లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యుడికి సాంత్వన చేకూర్చేలా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయం' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ.52లకు, గ్రేడ్ 1 పచ్చి బియ్యం ( రా రైస్ ) రూ.50లకు రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైసు మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో ఆగస్టు 1వ తేదీ నుంచి ప్రజలకు అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి, సోదరులు నాదెండ్ల మనోహర్. సామాన్యుడిపై ధరల భారం పడకుండా కూటమి ప్రభుత్వం తరపున ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం స్వాగతించదగినదని చెప్పారు. బహిరంగ మార్కెట్ ధరలను సమీక్ష చేసి, మిల్లర్లతో అత్యవసరంగా సమావేశం నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండేలా మేలైన ధరలను నిర్ణయించారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ పాలనపరమైన నిర్ణయం సామాన్య ప్రజల ఆర్థికభారాన్ని తగ్గిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

# విద్యార్థులకు మార్కులు రాకపోతే.. సీఎం నా మార్కులు తగ్గిస్తారు..

- పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన విద్యామంత్రి నారా లోకేష్
- పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా

**కంకిపాడు,జూలై 27 (వార్తాప్రభ) :** విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయని, ఫలితాలపై దృష్టిపెట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. కంకిపాడు మండలం పునాదిపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలపై మంత్రి ఆరా తీశారు. ముందుగా పాఠశాలలోని పదో తరగతి 'ఏ' సెక్షన్ విద్యార్థులతో మంత్రి సంభాషించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మీ సీనియర్స్ కంటే మీరు బాగా చదవాలి. గతేడాది పదో తరగతిలో 67శాతం మంది విద్యార్థులు మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర సరాసరి కంటే ఇది 11 శాతం తక్కువ. మీకు మార్కులు రాకపోతే సీఎం చంద్రబాబునాయుడు గారు నా మార్కులు తగ్గిస్తారు. కాబట్టి మీరంతా బాగా చదవాలని వారిని ఉత్సాహపరిచారు.

**మీరు చేయాల్సిందల్లా బాగా చదవడమే..** విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యం. పది, ఇంటర్మీడియట్ చదివే సమయంలో నా జీవితంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. ఇప్పుడు మంచి మార్కులు వస్తేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ అందజేత, పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి ఆరా తీశారు. బాగుందని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ప్రజాప్రభుత్వంలో మధ్యాహ్న భోజనానికి ఫైన్ రైస్ ను వినియోగిస్తున్నామని చెప్పారు. రాగి జావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం అని మంత్రి సరదాగా ప్రశ్నించగా.... అధికశాతం మంది విద్యార్థులు చిక్కీ ఇష్టమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రభుత్వం కృషిచేస్తోందని, అన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తోందని, మీరు




చేయాల్సిందల్లా బాగా చదవడమేనని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. చదువుకున్నది జీవితంలో ఎంతవరకు ఉపయోగపడుతున్నదన్నది ముఖ్యం, లోకజ్ఞానం కూడా అవసరమేనని పేర్కొన్నారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

**అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తి ..** గతేడాది కంటే ఈ ఏడాది 19 మంది విద్యార్థులు పాఠశాలలో కొత్తగా ప్రవేశాలు పొందారు. ఇందుకు పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. మౌలిక సౌకర్యాల్లో పాఠశాల 2.76 రేటింగ్ సాధించింది. అయితే పాఠశాలలోని విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉండటంపై మంత్రి అసృతృప్తి వ్యక్తం చేశారు. అద్భుతమైన మౌలిక సౌకర్యాలు, మంచి ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ లెర్నింగ్ అవుట్ కమ్స్, సమ్మెటివ్, ఫార్మాటివ్ అసెస్ మెంట్స్ లో స్కూల్ వెనుకబడి ఉంది. లెర్నింగ్ అవుట్ కమ్స్ లో 0.9శాతం రేటింగ్ సాధించింది. పట్టణ ప్రాంతానికి దగ్గరగా ఉన్న పాఠశాల అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడి ఉందని, లెర్నింగ్ అవుట్ కమ్స్ పై ప్రత్యేక దృష్టిసారించాలని ఈ సందర్భంగా అధికారులను మంత్రి ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని సూచించారు. అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని నివారించాలన్నారు. ఒకేషనల్ ల్యాబ్స్ పైనా దృష్టిసారించాలని ఆదేశించారు. ఇంటర్ లో ఒకేషనల్ కోర్సులపై దృష్టిసారించడం ద్వారా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు.

**విద్యారంగంలో సంస్కరణలు పూర్తయ్యాయి.. ఫలితాలపై దృష్టిపెట్టాలి..** పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విషయంలోనూ మంత్రి ఆరా తీశారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**కంకిపాడు,జూలై 27 (వార్తాప్రభ) :** కంకిపాడు మండలం పునాదిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో ఒకే వరుసలో కూర్చొని భోజనం చేస్తూ వారి విద్యాభ్యాసం, పాఠశాల వాతావరణం, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర అంశాలపై ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, మెనూ అమలు, పరిశుభ్రతపై కలెక్టర్ ఆరా తీశారు. భోజనం రుచి, నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల బోధన, చదువుపై ఆసక్తి వంటి అంశాలపై కూడా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూ, వారు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ప్రోత్సహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులంతా ఐక్యమత్యంగా ఉండాలి

### -ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



**విజయవాడ,జూలై 27 (వార్తాప్రభ) :** యాదవులంతా ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తెలంగాణ "సనత్ నగర్" అసెంబ్లీ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. తలసాని వ్యక్తిగత పనిమీద విజయవాడ వచ్చిన సందర్భంగా సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో నగర యాదవ ప్రముఖులు తట్టి అర్జున్ రావు నేతృత్వంలో యాదవ ఆత్మ బంధువుల సమావేశం స్థానిక విజయ సంస్థల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ యాదవులు లేనిదే చరిత్ర లేదని, శ్రీకృష్ణుని వారసులం మని పేర్కొన్నారు. నీతి, నిజాయితీ కి మారుపేరుగా యాదవ జాతి మనుగడ సాగిస్తుందన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మొదటగా తెరిచేది కూడా "గొల్ల మిరాశిదారు" అని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాలలో పెద్ద సంఖ్యలో జనాభా కలిగిన బలమైన సామాజిక వర్గం యాదవులదని వారు తెలిపారు. ఎవరి దయ దక్షిణ్యాల కోసం ఎదురు చూడవలసిన అవసరం యాదవ జాతికి లేదన్నారు. రాజకీయంగా ఎవరు ఏ పార్టీలో ఉన్నా జాతి విషయానికి వచ్చేసరికి యాదవులంతా ఒకటిగా ఉండాలని తలసాని పిలుపునిచ్చారు శ్రీ కృష్ణాష్టమిని ఘనంగా నిర్వహించాలని తలసాని కోరారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను ఉన్నానన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని, తన అండ దండలు యాదవ జాతికి ఎల్లప్పుడు ఉంటాయని తలసాని పేర్కొన్నారు. విజయవాడ నగరంలో నాలుగు సార్లు కార్పొరేటర్ గెలవటం, డిప్యూటీ మేయర్ గా పనిచేయటం ఆషామాసి విషయం కాదని, ఆ ఘనత సాధించిన యాదవ ప్రముఖులు వెంకట సత్యనారాయణ అభినందనీయుడు అన్నారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి యాదవ సంగీయులు పెద్ద ఎత్తున తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఊరేగింపుగా దుర్గమ్మ దర్శనము మరియు విజయ విద్యా సంస్థల వరకు భారీ ర్యాలీగా తోడుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు చరణ్ యాదవ్, నగర యాదవ ప్రముఖులు ఎస్.పి. యాదవ్, ఐతా కిషోర్ యాదవ్, అంబటి వెంగయ్య యాదవ్,గోళ్ళ రాజు యాదవ్, జోగా రాజు యాదవ్,డా. కండే గురవయ్య యాదవ్, కందుల లీలా కృష్ణ యాదవ్, పిల్లల రాజా యాదవ్, సాధం శివాజీ యాదవ్,కాకర్ల హరీష్ యాదవ్, అక్కల విష్ణు యాదవ్,దానబోయిన ప్రసాద్ యాదవ్, తట్టి కోళ్ల అశోక్ యాదవ్, పడాల రమణ యాదవ్ తదితర యాదవ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కార్పొరేట్లకు తాకట్టు పెట్టవద్దు

### -ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ




**ఇబ్రహీంపట్నం,జూలై 27 (వార్తాప్రభ) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మిక చట్టాలను కార్పొరేట్లకు తాకట్టు పెట్టడం దురదృష్టకరమని ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ విమర్శించారు. కొండపల్లిలో ఐఎఫ్టీయూ ఇబ్రహీంపట్నం మండల ప్రథమ మహాసభ కొప్పుల కుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలోపేతం చేయకుండా కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం ద్వారా కార్మిక హక్కులను కాలరాయడమేనన్నారు. దేశంలో 90 శాతం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కోల్పోయేలా, పని గంటలు పెరిగేలా సంస్కరణలు తీసుకొచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి జి.హరికృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ, బీసీడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి షేక్ మీరావలీ మాట్లాడారు. తొలుత ఐఎఫ్టీయూ జెండాను జ్ఞానేశ్వర్ ఆవిష్కరించారు. సభలో అమరవీరులకు సంతాపం ప్రకటించి మౌనం పాటించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీను ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఐఎఫ్టీయూ మండల నూతన అధ్యక్షుడిగా శ్రీను, ఉపాధ్యక్షులుగా కోనేటి లక్ష్మీ సూరమ్మ, కార్యదర్శిగా కొప్పుల కుమార్, సహాయ కార్యదర్శులుగా నాగరాజు, సాంబశివరావు కోశాధికారిగా ఆంజనేయులు మొత్తం 11 మందితో నూతన కార్యవర్గం ఏర్పడింది.


## సర్టిఫికెట్లు పోయినవి

కుందా రాధా మాధవి D/o.వెంకట రమణమూర్తి పేరుతో గల 10th క్లాస్ : (Board Of Secondary Education) మార్క్స్ మెమో Reg.No .EE038833, ఇంటర్ : (Board Of Intermediate Education A.P.) మార్క్స్ మెమో Reg. No. 0825222136 , డిగ్రీ: (Acharya Nagarjuna University) మార్క్స్ మెమో & ఒరిజినల్ డిగ్రీ Reg. No. Y83179086 మరియు M.B.A. : (KRISHNA UNIVERSITY) మార్క్స్ మెమో & ఒరిజినల్ డిగ్రీ Reg. No. Y11MBA220023 గల ఒరిజినల్స్ తీసుకొని జెరాక్స్ నిమిత్తం ది. 22.07.2026న మచిలీపట్నం, నిజాంపేటలోని నాయింటి వద్దనుండి చల్లరాస్తా సెంటర్‌లో గల వాణీస్వీట్ షాప్ వద్దకు వెళుచుండగా మార్గ మధ్యంలో పోయినవి.దొరికిన వారు తెలుపగలరు.

సెల్ : 83282 29393

# సంపాదకీయం

## సీజేపీ రాజకీయ పార్టీగా...హిట్ అవుతుందా ?

రాజకీయ పార్టీ అన్నది ఎవరైనా పెట్టవచ్చు. కానీ అది నిలిచి గెలవడం అన్నది అతి ముఖ్యం. ఆ విధంగా తీసుకుంటే భావోద్వేగం నుంచి పుట్టుకుని వచ్చిన ఒక సంస్థ రాజకీయ పార్టీగా పరిణామ క్రమం చెందడం అంటే అది ఎంత వరకూ వర్కౌట్ అవుతుంది అన్నదే కీలకమైన చర్చ. కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో ఇపుడు అదే డిస్కషన్ జరుగుతోంది. నీట్ పరీక్షా పత్రం లీకేజి జరిగింది అంటూ సీజేపీ వాట్సప్ లో ఏర్పాటు కావడం ఆ తరువాత అది గ్రౌండ్ లోకి దిగి నిరసనలు చేయడం చివరికి జంతర్ మంతర్ వద్ద అతి పెద్ద ఆందోళనంగా మారి పార్లమెంట్ మార్చ్ కి వెళ్ళడం అక్కడ పోలీసుల లాఠీలతో సీజేపీకి ఎక్కడ లేని సానుభూతి రావడం ఇలా దేశవ్యాప్తంగా చర్చ సాగి చివరికి ప్రభుత్వం కూడా ఈ ఇష్యూని ముగించే క్రమంలో కేంద్ర మంత్రి చేత రాజీనామా ఇప్పించింది. అలాగే సీజేపీ డిమాండ్లకు తలొగ్గింది. అంతా బాగానే జరిగిపోయింది. ఈ మొత్తం విషయంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే నాయకత్వం వహించారు. ఆయన తాజాగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మీద మాట్లాడుతూ ఇది ఫస్ట్ స్టెప్ మాత్రమే అన్నారు. అంతే కాదు ఈ పోరాటం ఇంకా ముగియలేదని ఆయన స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను విద్యార్థి శక్తి సాధించిన తొలి విజయంగా అభివర్ణించారు. అందువల్ల ఇది ఇంకా ముగియలేదని, ఇది ఆరంభం మాత్రమేనని ఆయన చెప్పడం విశేషం. విద్యావ్యవస్థలో పూర్తి మార్పులు వచ్చేవరకు తమ పోరాటం ఆగదని అభిజిత్ దీప్కే తేల్చి చెప్పారు. దీని అర్థం సీజేపీ పేరుతో మరిన్ని ఉద్యమాలు చేపడతామని చెప్పడమే అని అంటున్నారు. అంతే కాదు సీజేపీని ఒక రాజకీయ పార్టీగా ఏర్పాటు చేస్తున్నారా అన్న ప్రశ్నకు దాని నాయకులు కాదు అని గట్టిగా క్లారిటీ ఇవ్వడం లేదు. నో ఇపుడే చెప్పలేమని అంటూ భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశంపై పెద్ద హింట్ ఇచ్చారు. అయితే దీనిపై ఇంకా స్పష్టమైన తుది నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు.ఇక కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాతో తమ ప్రధాన డిమాండ్‌ను సాధించుకున్న తర్వాత రాజకీయ ప్రత్యామ్నాయంగా మారే అంశాన్ని కొట్టిపారేయలేమని సీజేపీ ప్రతినిధులు తెలిపారు. అయితే డిజిటల్ మాధ్యమాల ద్వారా వచ్చిన ఈ యువత బలమైన శక్తిగా మారుతుందా లేక ఉద్యమంతోనే ఆగిపోతుందా అనేది రాబోయే కాలం నిర్ణయిస్తుందన్నది ఒక విశ్లేషణ. ఎందుకంటే ఈ రోజున ఇరవై లక్షల మంది నీట్ రాశారు. వారి తల్లిదండ్రులతో పాటు అంతా ఈ అంశం మీదనే సీజేపీకి మద్దతు ఇచ్చారు. అలాగే విద్యార్థుల బాగు కోరుకునే వారు కూడా ఇదే విషయం మీద తమ సపోర్టు ఇచ్చారు. ఇక ఆ ఇష్యూ అయితే ముగిసింది. కానీ ఇపుడు సీజేపీ రాజకీయ పార్టీగా మారేందుకు ప్రయత్నాలు చేస్తే మాత్రం మద్దతు ఇవ్వడానికి వీరంతా సిద్ధంగా ఉంటారా అంటే జవాబు చెప్పలేమనే వస్తుంది. సీజేపీ ఎపుడైతే రాజకీయాలు మాట్లాడి పార్టీగా రూపాంతరం చెందుతుందో అపుడు అది కూడా మిగిలిన పార్టీల మాదిరిగానే ఆ తానులో ముక్కగా ఉంటుంది. అపుడు జనాల ఆలోచనలు కూడా మారుతాయి. పైగా రాజకీయ పార్టీగా నిలబడాలి అంటే సీజేపీకి ఈ బలం సరిపోదు, గట్టి సిద్ధాంత భూమిక ఉండాలి. అంతే కాదు దేశంలోని 150 కోట్ల మంది ప్రజల కోసం పాటు పడేలా ఆ పార్టీ విధానాలు ఉండాలి. ఇపుడు చూస్తే అభిజిత్ దీప్కే సహా కొందరు మాత్రమే సీజేపీకి కనిపిస్తున్నారు. జనాకర్షణ అన్నది రాజకీయాల్లో చాలా ముఖ్యం. నీట్ వంటి ఇష్యూలు భావోద్వేగ పూరితమైనవి కాబట్టి అవే జనాలను పోగు చేస్తాయి. కానీ రాజకీయ పార్టీగా ముందుకు వస్తే ఇమేజ్ గ్లామర్ అవసరం అవుతుంది. ఇలా ఎన్నో లెక్కలు ఉన్నాయి.ఇక సీజేపీ రాజకీయ పార్టీ అవతారం ఎత్తి జనం ముందుకు వచ్చినా ఆశించిన స్పందన అయితే దక్కుతుందా అన్న ప్రశ్నలు ఉన్నాయి. అదే సమయంలో విపక్ష పార్టీలతో చేతులు కలిపినా వారి జట్టు కట్టినా ఆ ఉన్న ఫ్రెష్ గ్లామర్ లుక్ కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇక సీజేపీ విడిగా పోటీ చేస్తే ఎంతో కొంత యువత ఓట్లు లాగేసుకుంటే ఆ కాడికి కేంద్రంలో బేజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేక ఓట్లు చీలిపోతాయి. అలా కాకుండా ఇండియా కూటమి సరసన చేరి పోటీకి వచ్చినా కూడా ఇంపాక్ట్ అయితే పెద్దగా ఉండదని అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా విద్యార్థులు అంతా కలసి తమ సమస్య విషయంలో ఎలుగెత్తి చాటి ఒక పరిష్కారం సాధించుకున్నారు అన్నంతవరకే సీజేపీకి క్రెడిట్ ఇప్పటికి అయితే ఉంది. దీనికి మించి ఎక్కువగా అంచనాలు వేసుకుని రాజకీయ పార్టీగా రూపాంతరం చెందితే మాత్రం ఆశించిన ఫలితాలు వస్తాయని ఎవరూ అనుకోవడం లేదు. అయినా సరే ముందు ముందు ఏమి జరుగుతుంది అన్నది చూడాల్సి ఉంది.

## తమ్మిన పోతరాజు కళ్యాణ మండపం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

### వి ఎమ్ సి కమిషనర్‌కు పి జి ఆర్ ఎస్ ద్వారా సీపీఐ 48వ డివిజన్ శాఖ వినతి




**విజయవాడ పశ్చిమ జులై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చిట్టినగర్ ఏరియా, టేనరుపేట ఉప్పలపాటి రామచంద్రరాజు వీధిలోని కొండపై ఉన్న 'తమ్మిన పోతరాజు కళ్యాణ మండపం' నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని సీపీఐ 48వ డివిజన్ ఇన్చార్జ్, మాజీ కార్పొరేటర్ డి.వి. రమణబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ కి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా సోమవారం వినతిపత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా డి.వి. రమణబాబు మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో నివసిస్తున్న అల్పదాయ, పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం స్థానికుల కోరిక మేరకు 2005లో కళ్యాణ మండపం మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టారని, నాటి నుండి అందులో శుభకార్యాలు నిర్వహించుకునేవారని తెలిపారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ కళ్యాణ మండపాన్ని సచివాలయంగా మార్చడంతో, స్థానిక ప్రజలు శుభకార్యాలు మరియు ఇతర కార్యక్రమాలు రోడ్లమీదే చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.?దీన్ని దృష్టిలో ఉంచుకొని కళ్యాణ మండపంపై 2వ అంతస్తు నిర్మాణం 2023లో ప్రారంభించినప్పటికీ, గత ప్రభుత్వ హయాం నుండి నేటి కూటమి ప్రభుత్వం వరకు ఆ పనులు పూర్తికాక అసంపూర్తిగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల వేలాదిమంది స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుతం ఆ మండపం పాడుబడిన ఇనుప గేట్లు, చెత్తాచెదారంతో నిండిపోయిందని పేర్కొన్నారు.?కావున మున్సిపల్ కమిషనర్ గారు తక్షణమే స్పందించి, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా 2వ అంతస్తు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయించి, ప్రజల శుభకార్యాలకు వినియోగించేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో సీపీఐ 48వ డివిజన్ ఇన్చార్జ్ ఓ మాజీ కార్పొరేటర్ డి.వి. రమణబాబుతో పాటు:కరోతి వెంకటేశ్వరావు (48వ డివిజన్ కార్యదర్శి)బెవర శ్రీనివాసరావు (48వ డివిజన్ సహాయ కార్యదర్శి)ఎస్.వి. రమణారావు (48వ డివిజన్ కోశాధికారి)మరియు సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "మార్పు కావాలి" నినాదంతో జరిగే పాదయాత్రలు జయప్రదం చేయండి- జి.కోటేశ్వరరావు పిలుపు!



**విజయవాడ పశ్చిమ జులై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్య పాదయాత్రలు నిర్వహించాలని సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆగస్టు 6 తేదీ నుండి 15 తేదీ వరకు నగర వ్యాప్తముగా నిర్వహించనున్న పాదయాత్రలు జయప్రదం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం 45 వ డివిజన్,విద్యాధరపురం,ఉప్పలపాటి సుబ్బరాజు భవన్ లో నిర్వహించిన పడాల తవుడమ్మ అధ్యక్షతన జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో పాల్గొన్న కోటీశ్వరరావు మాట్లాడుతూ. నేడు భారతదేశంలో అనేక కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి కేంద్రంలోని బిజెపి నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం అవలంబిస్తున్న నియంతృత్వ, అసమర్థ, మతతత్వ విధానాల వలన దేశంలో ప్రజల జీవనప్రమాణాలు రోజురోజుకి దిగజారుతున్నాయని అయన ఎద్దేవా చేసారు. దేశంలో అధిక శాతంగా ఉన్న యువతకు యాడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తాము అని ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత కనీస ఉపాధి కరువై తీవ్రమైన నిరాశ, నిస్పృహలతో కట్టిమిట్టాడుతు ఆత్మహత్యలను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించిందని అని అన్నారు, అదే విధంగా పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయ వనరులు చాలక నేడు కోట్లాది మంది పేద ప్రజలు అర్ధాకలితో అలమటిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుందని. వ్యవస్థలో పెరిగిపోతున్న అలసత్వం, అవినీతిపై ప్రశించే గొంతుకలను వారి కబంధహస్తాలలో ఉన్న వ్యవస్థను ఉపయోగించి దేశద్రోహులుగాను, మతప్రాదిపదికగా విభజించి దేశపౌరుల మధ్య విద్వేషలు రెచ్చగొడుతూ ప్రజల భావోద్వేగాలతో వారి రాజకీయ ప్రయోజనాలను కాపాడకుంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వక్తం చేసారు. రాష్ట్రాల్లోని కూటమి ప్రభుత్వం మరియు ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంటే తందానా అనే విధంగా వారి స్వప్రయోజనాల కోసం వారి విధానాలను తూచాతప్పకుండా పాటిస్తూ ప్రజలను వంచిస్తున్నారని రాష్ట్రంలో యువత నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని మేము అధికారంలోకి వచ్చిన వంటనే ప్రభుత్వ శాఖలలో ఉన్న పోస్టులను భర్తీ చేస్తాము, అలాగే నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల నిరుద్యోగ భృతి కల్పిస్తామన్న హామీ ఏమైందని ప్రశించారు. అదే విధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలకు సంజీవని వంటి ఆరోగ్యశ్రీ నిదులకోత కారణంగా పేదలకు వైద్యం అందని పరిస్థితి ఉందని, చంద్రబాబు ప్రవేటీకరణకాంక్షతో రాష్ట్రంలో విద్య, వైద్య వ్యాపారం విశృంఖలంగా సాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటువంటి అనేక సమస్యల పట్ల ప్రజలను చైత్యన్య పరిచేందుకు నగరంలో ఆగస్టు 6వ తేదీ నుండి ఆగష్టు 15 వ తేదీ వరకు ప్రజా చైతన్య పాదయాత్రలు నగర వ్యాప్తముగా నిర్వహించడం జరుగుతుంది అని ఈ పాదయాత్రలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆకాక్షించారు.డివిజన్ పార్టీ ఇంచార్జి నగర కార్యదర్శివర్గ సభ్యురాలు పంచాదర్ల దుర్గంబ మాట్లాడుతూ దేశంలో సగభాగంగా ఉన్న మహిళలకు చట్ట సభలలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మహిళా సాధికారత సాదించేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్ అమలుకు జనగణన, డీలిమిటేషన్ వంటి వివాదాస్పద అంశాలతో ముడి పెడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలయాపన చేస్తూ మహిళలకు మోసం చేస్తుంటే. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మేము ఏమి తగ్గము అన్న చందంగా ఎన్నికల సమయంలో ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు అని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడచినా ఇప్పటికి ఒక్క సిలెండర్ మాత్రమే ఇవ్వడం పూర్తిగా మహిళలకు వెన్నుపోటు పొడవడమే అని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వాలు చేస్తున్న ఇటువంటి మోసాలకు మహిళా లోకం తగిన బుద్ధి చూపేందుకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు.ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివ ప్రసాద్ రాజు, సహాయ కార్యదర్శులు ఎర్రసాని జోసఫ్, అంజూరి సూరిబాబు, కోశాధికారి అత్యుత రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ.రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతినీ ఘనంగానివాళు లర్పించిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైనారిటీ.బాజీ బాబా



**విజయవాడ పశ్చిమ జులై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం స్థానిక 55వ డివిజన్ నైజాం గెట్ సెంటర్లో భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాజీ బాబా మాట్లాడుతూ కలాం అసలు పేరు ( అవుల్.ఫకీర్.జైనులద్దీన్ అబ్దుల్ కలాం). 11వ భారతదేశ రాష్ట్రపతిగా కామన్ మ్యాన్ ప్రముఖ శాస్త్రవేత్త మిస్సైల్ మెన్ గా ప్రసిద్ధి చెందారుదేశ క్షిపని అంతరిక్షపరిశోధనరంగాలలో ఎనలేని భారతదేశానికి సేవలందించారుభారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న పద్మ విభూషణ్ పద్మభూషణ్ అవార్డులు గౌరవం పొందారు .కలాం గారు 15 అక్టోబర్ 1931 తమిళనాడులోని రామేశ్వరంలో ఒక సాధారణ పేద ముస్లిం కుటుంబంలో జన్మించారు ఆయన విద్యా బాసం కోసం ఎంతో కష్టపడ్డారు. మద్రాస్ ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ నుండి ఏరోస్పేస్ ఇంజనీర్ పూర్తి చేశారు. 27 జులై 2015లో స్వర్గస్తులయ్యారు. అప్పటికి ఆయన వయసు 83 సంవత్సరాలు కలామ్ కి చిన్న పిల్లలు చదువుకునే పిల్లలు చాలా ప్రేమ అప్యాత చూపేవారు. కలలుకని సహకారం చేసుకోమని విద్యకి ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు భరతమాత ముద్దుబిడ్డగా భారతదేశాన్ని ఎనలేని సేవలందించారని బాజీ బాబా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షుడు షేక్ అన్వర్.మాజీ కార్పొరేటర్ ఎలకలు చలపతిరావు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల వెంకటరమణ వైసీపీ జిల్లా కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు వైసీపీ సీనియర్ నాయకులు బాలరాజురమేష్.వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి గొల్లగాని శ్రీనివాసరావు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ అధికార ప్రతినిధి తేజ్ కుమార్ రాష్ట్ర మున్సిపల్ వింగ్ సెక్రటరీ పైడాడశ్రీనివాసరావు రాష్ట్ర ఇంటలెక్చుర్ ప్రధాన కార్యదర్శి ఏనుగుల సునీల్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు బత్తుల పాండు పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దుర్గభవాని 46వ డివిజన్ అధ్యక్షుడు వెన్నం రజిని జిల్లా మహిళా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆర్కే రెడ్డి 55వ డివిజన్ ఎస్సీ అధ్యక్షుడు పల్లె బాబు వైసీపీ నాయకులు దిద్దుకూరుశివ షాజహాన్ బట్ట సాంబ కర్నాటి చంటి తదితర నాయకులు కలామ్ కి నివాళులర్పించారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన చింతల



**పెనుగంచిప్రోలు, జూలై 27:( వార్త ప్రభ ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి ని వివరిస్తూ పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఇంటింటి తెలుగు దేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. .పెనుగంచిప్రోలు లో 171 యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అజాద్, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చింతల సీతారామయ్య ప్రారంభించినారు. తెలుగుదేశ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా సంక్షేమం అభివృద్ధి గురించి ఇంటింటికి వెళ్లి ఇంటి యజమానులకు తెలియజేసినారు. ప్రజలు చిన్న చిన్న సమస్యలను విన్నవించగా అధికారులకు తెలియజేసనారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, కటికి నాగేశ్వరరావు, నెమలకూరి భాస్కరరావు, గద్దె శ్రీనివాసరావు, చిట్టి మల్ల నాగేశ్వరరావు, వేమూరి హనుమంతరావు, ధారావత్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.అలాగే 180 బూత్ లో తెలుగుదేశం పార్టీ గడచిన రెండు సంవత్సరాల నుండి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పై కరపత్రాలను ప్రతి ఇంటికి పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి నలమోలు వెంకట శివ రామ ప్రసాద్, 180 బూత్ కో - కన్వీనర్ గింజుపల్లి వెంకట రమణ పాల్గొన్నారు..

## జూలై 30న ధర్నాను జయప్రదం చేయండి

### సీఐటియు మండల కార్యదర్శి మహేష్



**ఇబ్రహీంపట్నం, జులై 27 (వార్తా ప్రభ ప్రతినిధి):**-పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్ , ఈఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్ కోరారు. కొండపల్లి ఐడీఏలోని హెచ్ పీ ప్లాంట్ వద్ద సోమవారం ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపల్లి పారిశ్రామికవాడలో హాస్పటల్ ను పునః ప్రారంభించాలని, పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థ కాలుష్యాన్ని నివారించాలని, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులకు ముఖ్యంగా మహిళా కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొండపల్లి పారిశ్రామిక కేంద్రంలోని ఆయిల్ సెక్టార్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని పెయిడ్ హాలిడేస్, ఓటీలు ఇవ్వాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

### బి జే పీ స్పోక్ పర్సన్ కనుమూరు రవిచంద్ర రెడ్డి




**విజయవాడ పశ్చిమ జులై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజలకు పాలనను చేరువ చేసేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' కు విశేష స్పందన లభిస్తోందని బీజేపీ స్పోక్ పర్సన్ కనుమూరు రవిచంద్ర రెడ్డి అన్నారు. సోమవారం, భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో బీ జే పీ స్పోక్ పర్సన్ కనుమూరు రవిచంద్ర రెడ్డి,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు,కూటమి నేతలతో కలిసి వినతులు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వైద్య సహాయం, రేషన్ కార్డులు, స్థానిక సమస్యలపై ప్రజలు వినతులు అందజేశారు..చాలా వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, మిగిలిన వాటిని సంబంధిత శాఖల ద్వారా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజా దర్బార్ల ద్వారా నేరుగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని బీజేపీ నేషనల్ మీడియా ప్యానలిస్ట్ , స్పోక్ పర్సన్ కనుమూరు రవిచంద్ర రెడ్డి తెలిపారు...సుజనా న్యాయ మిత్రా బాయన హేరంబ కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాదర్ల శివ, బొల్లేపల్లి కోటేశ్వరరావు, పల్లంటి అది తదితరులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు...

## బుద్ధా వెంకన్నను సత్కరించిన విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు



**విజయవాడ పశ్చిమ జూలై 27:(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన బుద్ధా వెంకన్నను సోమవారం విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. మల్లికార్జున పేటలోని ఆయన నివాసం లో వెంకన్నను కలసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాతో సత్కరించారు.పశ్చిమ నియోజకవర్గ బాధ్యతలను బుద్ధా వెంకన్నకు అప్పగించడం పట్ల వ్యాపార వర్గాల ప్రతినిధులుగా హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. బుద్ధా వెంకన్నను కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు గద్దం బాల వెంకట రవికుమార్, వి.వి.కె. నరసింహారావు, కొణిజేటి రమేష్, వి. శివప్రసాద్, కె.బి. శ్రీనివాస్ ఉన్నారు.

## భవిత్ సేవలు అభినందనీయం

### సామాజిక సేవకులు , సీ బి ఆర్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సీ బి ఆర్ ప్రసాద్




**విజయవాడ పశ్చిమ జులై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రత్యేక అవసరాలున్న చిన్నారులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తు కోసం పాటుపడుతున్న భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ సేవలు అభినందనీయమని ప్రముఖ సామాజిక సేవకులు, సీ బి ఆర్ అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ సీ బీ ఆర్ ప్రసాద్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అన్నారు.. సోమవారం భవానిపురం, ఆర్ టి సి వర్క్ షాప్ రోడ్డు లోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ కేంద్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జాగృత భారత ఎన్ జీ ఓ ఫౌండర్ పసుపులేటి గణేష్ తో కలిసి సందర్శించారు.. ప్రత్యేక అవసరాల విద్యార్థులతో మమేకమై ముచ్చటించారు. వారితో సరదాగా గడిపారుచిన్నారులకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.. చిన్నారులకు అందిస్తున్న ఫిజియోథెరపీ స్పీచ్, ఆక్యుపేషన్ థెరపీ వంటి సేవల గురించి భవిత్ ప్రిన్సిపల్ సునీతతో మాట్లాడారు.. చిన్నారులలో ఉన్న ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తును మెరుగుపరిచే బాధ్యతను భవిత్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ తీసుకోవడం అభినందనీయన్నారు. అందరం సమన్వయంతో పని చేస్తే ఈ చిన్నారులు కూడా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని సామాజిక సేవకులు సీ బీ ఆర్ ప్రసాద్ ఆకాంక్షించారు..

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనసేన పార్టీ సిటీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్,కూటమి నేతలతో కలిసి భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ .ఓ. సీ ను అందజేశారు...43 వ డివిజన్ , హెచ్ బీ కాలనీ కు చెందిన కొచ్చెర్ల కల్యాణ్ (48) లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల 29 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. జనసేన పార్టీ సిటీ జాయింట్ సెక్రటరీ శనివారపు శివ , 39 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు ఏలూరి సాయి శరత్ తదితరులు పాల్గొన్నారు...

## స్వతంత్ర భావాలు ఘనత



స్వతంత్రంగా బ్రతకడము
స్వయంకృషిని నమ్మడము
అభ్యాసం చేసుకో
గౌరవమే నిలుపుకో
పెరగాలి చురుకుదనము
తరమాలి బద్ధకము
ఉండాలి జీవితాన
ఆధ్యాత్మిక చింతన
పోవాలి పిరికితనము
రావాలి బహు ధైర్యము
అప్పుడే కదా విజయము
బాగుండును జీవితము
మారాలి నీచ స్వభావము
మానాలి అహంభావము
జీవితమిక సుభిక్షము
అగును దేదీప్యమానము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# శ్రీసిటీని సందర్శించిన ప్రముఖ బిజినెస్ ఫ్యామిలీ ప్రతినిధుల బృందం

**- పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక మౌళిక సదుపాయాలపై ప్రశంసలు**

**తిరుపతి :జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలోని ప్రముఖ వ్యాపార కుటుంబాలు, ఫ్యామిలీ ఆఫీసులకు చెందిన 10 మంది ప్రతినిధులతో కూడిన బృందం శనివారం శ్రీసిటీని సందర్శించింది. ఫ్యామిలీ పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థ ఐక్యా కనెక్ట్ ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది. ప్రస్తుతం ఐక్యా కనెక్ట్‌కు 6 దేశాలు, 16 నగరాల నుంచి 85 సింగిల్ ఫ్యామిలీ ఆఫీసులు అనుబంధంగా ఉండగా, ఇవి కలిపి 30 బిలియన్ డాలర్లకు పైగా కుటుంబ పెట్టుబడులను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రతినిధి బృందానికి అట్లాస్ ఫ్యామిలీ ఆఫీస్ చైర్మన్ మెహతాస్ హాస్పిటల్స్ చైర్మన్ డా. సమీర్ మెహతా నాయకత్వం వహించారు. పర్యటనలో భాగంగా బృందం శ్రీసిటీలోని ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను పరిశీలించడంతో పాటు బి ఎఫ్ జి, అల్‌స్టామ్, టి హెచ్ కె, పానాసోనిక్ వంటి ప్రముఖ పరిశ్రమలను సందర్శించి వాటి తయారీ కార్యకలాపాలను పరిశీలించింది. శ్రీసిటీ పెట్టుబడి అవకాశాలు, పారిశ్రామిక వాతావరణంపై సమగ్ర



అవగాహన పొందింది. ఈ సందర్భంగా డా. సమీర్ మెహతా మాట్లాడుతూ, తమ పర్యటనకు సహకరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పెట్టుబడి అనుకూల పారిశ్రామిక వాతావరణం తమను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. ఐక్యా కనెక్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మరియు దినేష్ హిందూజా ఫ్యామిలీ ఆఫీస్ హెడ్ జై రూపానీ




మాట్లాడుతూ, దూరదృష్టితో కూడిన ప్రణాళిక, సుస్థిర అభివృద్ధికి నిలయమైన శ్రీసిటీ ఎంతో ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు. భారతదేశంలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధికి ఒక ప్రమాణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా ఫ్యామిలీ ఆఫీసుల పెట్టుబడిదారులు శ్రీసిటీ సామర్థ్యాన్ని ప్రత్యక్షంగా అంచనా వేసే అవకాశం లభించిందని తెలిపారు.

## పట్టుదలతో న్యాయవాదిగా అర్హత సాధించిన పులివర్తి సుధా రెడ్డి

**తిరుపతి బార్ అసోసియేషన్ లైఫ్ మెంబర్‌గా చేరిక..**
**మౌలిక సదుపాయాల కోసం రూ.50 వేల విరాళం**



**చంద్రగిరి :జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మరోసారి మహిళల సంకల్పానికి, పట్టుదలకు నిదర్శనంగా నిలిచారు. రాజకీయ జీవితంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ విద్యపై ఆసక్తిని కొనసాగిస్తూ ఎల్.ఎల్.బి పూర్తి చేసి, ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ లో ఉత్తీర్ణత సాధించారు. దీంతో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేందుకు అర్హత పొందారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి తిరుపతి బార్ అసోసియేషన్‌లో లైఫ్ మెంబర్‌గా సభ్యత్వం పొందారు. బార్ అసోసియేషన్ కార్యాలయానికి చేరుకున్న ఆమెకు సహచర న్యాయవాదులు ఘన స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. నూతన న్యాయవాదిగా ఆమెకు సభ్యత్వం అందజేసి సత్కరించారు. అనంతరం తిరుపతి బార్ అసోసియేషన్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.50 వేల విరాళాన్ని పులివర్తి సుధా రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను ఆప్యాయంగా ఆహ్వానించి బార్ అసోసియేషన్‌లో సభ్యత్వం కల్పించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ బాధ్యతలతో పాటు విద్యను కొనసాగిస్తూ న్యాయవాదిగా అర్హత సాధించడం మహిళలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు అభినందించారు. మహిళలు సంకల్పం, కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని పులివర్తి సుధా రెడ్డి మరోసారి నిరూపించారని వారు కొనియాడారు.

## సేవా కార్యక్రమాలతో ఘనంగా డా. పి.సి. రాయులు జన్మదిన వేడుకలు

**రోగులకు పండ్ల పంపిణీ.. నిరుపేదలకు అన్నదానం..**
**కుష్టు బాధితులకు నిత్యావసర వస్తువుల అందజేత**



**తిరుపతి, జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ డా. పి.సి. రాయులు జన్మదిన వేడుకలు తిరుపతిలో ఆదివారం సేవా కార్యక్రమాల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. జన్మదినాన్ని కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, వైద్యులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై డా. రాయులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రేమ మందిర్ సేవా సంస్థలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వందలాది మందికి భోజన వసతి కల్పించారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు నిత్యావసర వస్తువులను అందజేసి వారి అవసరాలను తెలుసుకుని ధైర్యం చెప్పారు. కుమారధార రోడ్డులోని గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు వారికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందించారు. అలాగే తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యం గురించి



ఆరా తీశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా డా. పి.సి. రాయులు కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనిస్తూ విద్యార్థులకు విద్యా సహాయం, పేద రోగులకు వైద్య సహాయం, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులకు వివిధ సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సేవలందించాలనే సంకల్పంతో ట్రస్ట్ పనిచేస్తోందని వివరించారు. ఇటీవల తన వ్యాపార ఆదాయంలో నుంచి మరో రూ.1 కోటి నిధులను సేవా కార్యక్రమాల కోసం కేటాయించడం ద్వారా డా. రాయులు సామాజిక బాధ్యతను మరోసారి చాటుకున్నారని ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వేలాది మంది నిరుపేదలకు ఆహారం, నిత్యావసర సరుకులు, అవసరమైన సహాయాన్ని అందించి మానవతా సేవలో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. విద్య, వైద్యం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో శాశ్వత మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో ట్రస్ట్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు డా. పి.సి. రాయులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. సేవా దృక్పథంతో సమాజానికి అంకితమై పనిచేస్తున్న డా. రాయులు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షేమ ఫలితాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే- గరికపాటి శివ



**ఇబ్రహీంపట్నం, జులై 27(వార్తా ప్రభ ప్రతినిధి):** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఇబ్రహీంపట్నం మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి గరికపాటి శివ అన్నారు. సోమవారం కేతనకొండలో 45 రోజులపాటు నిర్వహించనున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రభుత్వ పథకాల వల్ల కలుగుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యతగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పత్రి లేపాక్షిరావు, కొమ్మూరు గోపాలరావు, చలపతిరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత**
**ముఖ్యమంత్రి చంద్రబాబు దే**
**తెలుగుదేశం పార్టీ నాయకులు**



**ఇబ్రహీంపట్నం, జులై 27(వార్తా ప్రభ ప్రతినిధి):** సంక్షేమం, అభివృద్ధి సమానంగా పాటిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వందని, ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ఆదర్శంగా నిలిచాలని తెలిపారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య. సోమవారం ఇబ్రహీంపట్నం కౌన్సిలర్ మరియు కస్తరించార్జ్ చనుమోలు నారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన అట్టాసం గా ప్రారంభించారు. స్వయంగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. సంక్షేమ ఫలాలు అందుతున్నాయా..?, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి లో దూసుకెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిచెన్నుబోయిన చిట్టి బాబు,సొసైటీ చైర్మన్ కోయ నెహ్రూ,పార్టీ అధ్యక్షులు కరిమికొండ బాలాజీ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 29 న జరుగు జాతీయ రహదారుల దిగ్బంధం ను జయప్రదం చేయండి



**మర్రిపాడు జులై 27 (వార్తాప్రభ)** మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద డీసీపల్లి పొగాకు రైతు సంక్షేమ సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పొగాకు పంటకు మద్దతు ధర కోసం చేస్తున్న రిలేదీక్షలు 4వ రోజు ప్రారంభమయ్యాయి. ఈ రిలే నిరాహార దీక్షలు పొగాకు ధరలు పెరిగే వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి మరియి డీసీపల్లి పొగాకు బోర్డు సంక్షేమ సంఘం అధ్యక్షులు మూలి వెంగయ్య వైస్సార్సీపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర నారాయణ స్వామి రైతు సంఘం మండల నాయకులు గంగినేని నారాయణ లు ప్రసంగించారు. రైతు నాయకులు బోడె శ్రీనాథ్ రెడ్డి చిన్నయ్య కృష్ణయ్య వెంకటయ్య రాజేష్ సుధాకర్ గుండెమడగల కాన్సాయిపేట బంటపల్లి గండ్లవీడు నల్లగొండ్ల బోటికర్ల పాడు ఎర్రబల్లి చవటపల్లి క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ చైర్లు మరియు స్టడీ ప్యాడ్ లు పంపిణీ



**మర్రిపాడు జులై 27 (వార్తాప్రభ)** మర్రిపాడు మండలం కంపసముద్రం ఉన్నత పాఠశాల కు చెందిన 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ సమయంలో వారు పడుతున్న ఇబ్బందులను గమనించి గ్రామానికి చెందిన మల్లు శ్రీనివాసులు రెడ్డి 35 వేల రూపాయల విలువ గల 28 స్టడీ చైర్లు మరియు 28 స్టడీ ప్యాడ్ లను బహూకరించారు. వాటిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కండ్లకూడి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 500 మంది విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం పంపిణీ!!



**మచిలీపట్నం జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సేవే పరమో ధర్మం అనే భావనతో మచిలీపట్నం చిలకలపూడికి చెందిన నడికోట నగేష్ కుమార్, ఆయన కుమారుడు నడికోట కృష్ణ ప్రసాద్ ప్రతి నెల చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఫోర్ట్ రోడ్‌లోని రాంజీ ప్రభుత్వ పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ప్రత్యేక మధ్యాహ్న భోజనం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మచిలీపట్నం మండలం సౌత్ ఎంఈఓ శ్రీనివాస రావు ప్రారంభించారు. విద్యార్థులకు వెజిటేబుల్ బిర్యానీ, గుడ్డు, బంగాళదుంప కుర్మా, స్వీట్‌తో కూడిన పౌష్టికమైన, రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆనందంగా భోజనం స్వీకరించగా, నిర్వాహకుల సేవా భావాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ప్రతి నెలా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న నడికోట నగేష్ కుమార్, కృష్ణ ప్రసాద్‌లను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో రిజిస్ట్రేషన్ లు జరుగుతున్నాయి

***ఆత్మకూరు రిజిస్ట్రేషన్ కార్యాలయ సబ్ రిజిస్టర్ టి శ్రీనివాసరావు వెల్లడి***



**ఆత్మకూరు జులై 27 (వార్తాప్రభ)** ఆత్మకూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం లోడాక్యుమెంట్ రైటర్స్ స్టాఫ్ వెల్డర్స్ సమ్మెతో సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు రిజిస్ట్రేషన్ కార్యాలయం సబ్ రిజిస్టర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోదలచిన ఆస్తి వివరాలతో తమను నేరుగా సంప్రదిస్తే అందుకు కావలసిన డాక్యుమెంట్ సిద్ధం చేసి రిజిస్ట్రేషన్ చేసి సాయంత్రానికి వాటిని తిరిగి పత్రాలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ ఎవరైనా సొంతంగా డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకుని వచ్చిన వెంటనే చలానా కట్టే విధానము ఇతర విషయాలు తెలిపి రిజిస్ట్రేషన్ చేస్తామని అలాగే స్టాంపులు కూడా తమ వద్దనే అమ్ముతున్నామని వాటిని అవసరమైన వారు కొనుగోలు చేయవచ్చుని వారు తెలిపారు. కార్యాలయంలో తమ సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నారని సమ్మెతో సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టవచ్చని వారు ప్రజలకు కోరారు.

## నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరించాలి



**మచిలీపట్నం జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం లో అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎం నవీన్. ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు. ప్రజా అర్జీల పెండింగ్ కేసులు పేరుకుపోయే పరిస్థితిని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక -- మీకోసం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ మేరకు ఆయన ఇన్చార్జి డిఆర్ఓ ఎస్ పోతురాజు, కేఆర్ఆర్సి ఎస్డిసి పి నీలకంఠేశ్వర రెడ్డి, చిలకలపూడి సిఐ ఎస్కే అబ్దుల్ నబీతో కలసి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి శాఖ అధికారి వారానికి ఒకసారి పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించి పారదర్శకంగా, నాణ్యతతో సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

**అర్జీల వివరాలు** పామర్రు మండలం ఐనంపూడి గ్రామంలో తాగునీటి ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీరు కలుషితమై వినియోగానికి అనర్హంగా మారిందని, అలాగే డ్రైనేజీ సమస్యతో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి అధికమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామానికి చెందిన భట్టు వీర రాఘవులు పీజీఆర్ఎస్‌లో అర్జీ సమర్పించారు. ఈ సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. పెడన మున్సిపాలిటీ 2వ వార్డు భోజనగుడి రోడ్డు సమీపంలో గృహ వ్యర్థాలు, ప్లాస్టిక్, చనిపోయిన జంతువుల కళేబరాలు, ఇతర చెత్తాచెదారాలను వేయడంతో ఆ ప్రాంతం డంపింగ్ యార్డుగా మారి దుర్వాసన వెదజల్లడంతో పాటు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని స్థానిక ప్రజలు పీజీఆర్ఎస్‌లో అర్జీ సమర్పించారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలాం ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి విద్యార్థులు

**కాచవరం పాఠశాలలో ఘనంగా భారతరత్న**
**డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 11వ వర్ధంతి**




**ఇబ్రహీంపట్నం, జులై 27(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కాచవరం లో భారతరత్న, భారతదేశపు 'మిసైల్ మ్యాన్', మాజీ రాష్ట్రపతి డాక్టర్ అవుల్ పకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం 11వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. భారతదేశానికి ఆయన అందించిన అపారమైన సేవలను, శాస్త్రవేత్తగా దేశ రక్షణ రంగానికి చేసిన కృషిని, రాష్ట్రపతిగా ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులకు ఆయన జీవిత విశేషాలను వివరిస్తూ, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉర్దూ ఉపాధ్యాయులు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం కు, గోసంరక్షణకు విరాళం



**పెనుగంచిప్రోలు, జూ లై 27( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం రైతు పేట వాస్తవ్యులు రాటకొండ రాధాకృష్ణమూర్తి కృష్ణకుమారి దంపతులు వారి మనవడు పొందూరి కళ్యాణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు, గోసంరక్షణకు 5,116 రూపాయలు విరాళముగా ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ కు అందజేశారు. అలాగే నందిగామ పట్టణమునకు చెందిన ఆలూరి బాలాజీ దంపతులు పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన జవాజి చందు దంపతులు గోశాలలో గోకుడు రాళ్లు ఇచ్చినారు.,వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు...

## మారుతి సుజుకి నూతన బ్రెజ్జా కారును ఆవిష్కరించిన చైర్మన్ రఘునాథ్ యాదవ్



**శేరిలింగంపల్లి,జూలై 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ సమీపంలోని వరుణ్ మోటార్స్‌లో మారుతి సుజుకి నూతన బ్రెజ్జా కారును తెలంగాణ యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ, వరుణ్ మోటార్స్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్, ఏజీఎం ఋషికేష్‌తో పాటు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ సంస్థ అభివృద్ధి చెందాలని, రాబోయే రోజుల్లో వరుణ్ మోటార్స్ మరిన్ని విజయాలు సాధించి మంచి లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శీతల్ చౌహాన్, బాలకృష్ణ యాదవ్, సంస్థ ప్రతినిధులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి సీ.ఎం.సి. కట్టుబడి ఉంది

### అధికారులు వెల్లడి



**శేరిలింగంపల్లి,జూలై 27 (వార్తాప్రభ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి అత్యధికంగా 25 ఫిర్యాదులు అందగా, ఇంజినీరింగ్‌కు 11, ఇతర విభాగాలకు మిగిలిన ఫిర్యాదులు అందాయి. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ కేటాయించి, సంబంధిత అధికారులు వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎంసీ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కు కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి.

### -బి.ఆర్.ఎస్.నేత ఎన్. శ్రీనివాసరావు (తులసిరావు) పిలుపు



**కూకట్ పల్లి, జూలై 27(వార్తాప్రభ):** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బి.ఆర్.ఎస్. సీనియర్ నేత ఎన్. శ్రీనివాసరావు (తులసిరావు) పిలుపునిచ్చారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్‌లో జరుగుతున్న సర్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ శ్రీనివాసరావు (తులసిరావు) సోమవారం పర్యవేక్షించారు. కూకట్పల్లి డివిజన్లో బూతు నెంబర్ 16 లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర ప్రక్రియపై స్థానిక నాయకులు కార్యకర్తలు దృష్టి సారించాలని ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేష్ బిఎల్ఎ, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## కె.పి.హెచ్.బి. కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ కు శుభాకాంక్షల వెల్లువ...




**కూకట్ పల్లి,జూలై 27(వార్తాప్రభ):** కె.పి.హెచ్.బి. కాలనీ నూతన సిఐగా నియమితులైన విజయ్ కుమార్ ని పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి సోమవారం సిఐ విజయ్ కుమార్ ను కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం

### అభివృద్ధి సంక్షేమంపై ప్రజలకు వివరణ



**చేజర్ల జూలై 27 (వార్తాప్రభ)** కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు పరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాలతో తాళ్లూరు గిరినాయుడు సూచనతో మాముడూరు గ్రామంలో సోమవారం టిడిపి ప్రభుత్వం అందించిన నమ్మకం అభివృద్ధి సంక్షేమంపై చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే ప్రజలు నుండి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టిడిపి పార్టీ మండల కన్వీనర్ షేక్ సిరాజుద్దీన్ మండల సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీర రాఘవరెడ్డి గోనుగుంట రాంబాబు టిడిపి పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమవరపు హజరత్తయ్య బిల్లుపాటి వెంకటేశ్వర్లు మరియు టిడిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ట్ సేవలు అభినందనీయం

● బాధ్యతలు చేపట్టిన 320 బి జిల్లా నూతన కమిటీ ● అధ్యక్షులు శైలజా నాయర్ ● ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి ● సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా చల్లా శ్రీనివాస్ రెడ్డి



**కూకట్ పల్లి,జూలై27(వార్తాప్రభ):** లయన్స్ ఇంటర్నేషనల్ లో 320 బి డిస్ట్రిక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అన్ని క్లబ్ లకు ఆదర్శంగా ఉంటాయని పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. 320 బి డిస్ట్రిక్ట్ 11వ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కొంపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 320 బి నూతన గవర్నర్ శైలజ నాయర్, ఫస్ట్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా అవంతి రెడ్డి, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఐ డి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన శైలజ నాయర్ పట్టుదలతో పని చేసే వ్యక్తిత్వం గల వారిని అన్నారు. ఆమె మార్గదర్శకంలో జిల్లాలోని క్లబ్బులు మరింత చురుకుగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేత్రదానం ఆవిష్కతను గుర్తు చేస్తూ ప్రత్యేక పోస్టర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్స్టలేషన్ చైర్మన్ హాలోక్ కుమార్ జ, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్లు సెల్వ సాయిరాంరాజు, రాజేంద్రప్రసాద్, ఎస్ ఎన్ రెడ్డి, దీపక్ భట్టాచార్య, విద్యాసాగర్ రావు, విజయ్ కుమార్ శెట్టి, మోహన్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ హేమల్ కన్విద్ తదితరులు పాల్గొన్నారు.

# బి.జె.పి.ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలి.

### -బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, జులై 27(వార్తాప్రభ):** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. మేడ్చల్ మల్కాజ్గిరి (అర్బన్) జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా నూతన పదాధికారులకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా జిల్లా ఓబీసీ మోర్చా కమిటీలో పదాధికారులుగా నియమితులైన అత్కరి మల్లేష్, సతీష్ గౌడ్, పండుగ రేణుక, తేజస్విని,శ్రవణ్ కుమార్ ,దిలీప్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని, వారి అంకితభావం, సేవాభావంకు తగిన సమయంలో తగిన గుర్తింపు, బాధ్యతలు అందజేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఓబీసీల సంక్షేమం, సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వాటి ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రయోజనం పొందేలా కృషి చేయాలని ఓబీసీ మోర్చా నూతన కమిటీ సభ్యులకు సూచించారు. జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్ నాయకత్వంలో బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుక




**భద్రాద్రి కొత్తగూడెం జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వార్తా ప్రభ (ప్రతినిధి) సుజాతనగర్, వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాల నందు మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల నిర్వాహకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత అంతరిక్ష క్షిపణి రంగాల్లో దేశానికి ఎంతగానో సేవ చేశారని అందుకనే ఆయన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పిలుస్తారని అన్నారు. కలలు కనండి వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి అని ఆయన ఇచ్చిన పిలుపు ప్రతి ఒక్కరికి మార్గదర్శకామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దయాకర్, రమేష్, శ్రీకాంత్, బాబురావు, లక్పతి, హెచ్ఓడి లు రవికిరణ్, వినోద్,మునీర్,కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, అనిల్,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇంకుడు గుంతలతోనే భూగర్భ జలాల రక్షణ:

## -పర్యావరణ సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్

### 25 ఏళ్లుగా ఇంట్లో ఇంకుడు గుంత ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంపిస్తున్న వినూత్న చొరవ ఇంకుడు గుంత లేకపోతే బోరు మోటార్లు సీజ్ చేయాలి, రూ. లక్ష జరిమానా విధించాలి



**సూరారం, 27, (వార్తాప్రభ) :** ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారానే భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి నుండి కాపాడుకోగలమని పర్యావరణ, సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. తన స్వగృహంలో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన 14 అడుగుల లోతు ఇంకుడు గుంతను శుభ్రపరుస్తూ ఆయన వర్షపు నీటి సంరక్షణపై పలు విషయాలను వెల్లడించారు. ప్రతి సంవత్సరం భవనం పైకప్పు నుండి వచ్చే డస్ట్, పూడికను తొలగించి, మళ్లీ కొత్త ఇసుకను పోసి వర్షపు నీరు సులభంగా భూమిలోకి ఇంకేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇంకుడు గుంత ఫలితంగానే తమ ఇంట్లో 15 ఏళ్ల క్రితం వేసిన 300 అడుగుల లోతు బోరుబావి నేటికీ సమృద్ధిగా నీటిని ఇస్తోందని వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోకపోతే భవిష్యత్తులో 3000 అడుగుల లోతు బోరు వేసినా చుక్క నీరు లభించని ఘోరమైన పరిస్థితి వస్తుందని కోల రవీందర్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క ఏడాది వర్షాలు పడకపోతే హైదరాబాద్ నగరం బెంగళూరు కంటే ఘోరమైన నీటి అభద్రతను ఎదుర్కొంటుందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు మరియు బోర్ మోటార్ అసోసియేషన్లు కఠిన నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా బోర్ వేసేటప్పుడు ఇంకుడు గుంత ఉంటేనే అనుమతి ఇవ్వాలని, బోరు వేసే సమయంలో ఒక్క చుక్క నీరు కూడా రోడ్డుపైకి రాకుండా చూడాలన్నారు. ఇంకుడు గుంత లేకుండా బోర్ వేస్తే ఆ బోర్ మోటార్‌ను సీజ్ చేయడంతో పాటు రూ. లక్ష వరకు జరిమానా విధించాలని సూచించారు. ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, గగనతల భవంతులు వెలస్తుండటంతో వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశమే లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిహెచ్ఎంసి పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజులరామారం, పాత సర్కిళ్లలో తవ్విన వందలాది ఇంకుడు గుంతలు ప్రస్తుతం చెత్తాచెదారంతో మూసుకుపోయాయని, కొంపల్లి సర్కిల్ సూరారం కాలనీ రామ్‌లీలా మైదానంలో ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ పరిస్థితి దాపురించిందన్నారు.

**ప్రభుత్వానికి పలు కీలక సూచనలు:** 1. లేఔట్, రిజిస్ట్రేషన్ అనుమతులు:లి ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత ఉంటేనే ఇళ్ల రిజిస్ట్రేషన్ చేయాలి. హెచ్ఎండిఏ పరిధిలో ఇంకుడు గుంత లేదా ఇంజెక్షన్ బోర్ ఉన్న లేఔట్లు, ప్లాన్లకు మాత్రమే అనుమతులు ఇవ్వాలి. 2ప్రభుత్వ రాయితీలు, ఉద్యోగుల నిబంధనలు:లి ఇంకుడు గుంతలు లేని వారికి ప్రభుత్వం ఇచ్చే ఏ విధమైన సబ్సిడీలు, రైతుబంధు వంటి పథకాలు వర్తింపజేయకూడదు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకుడు గుంత ఉంటేనే ఉద్యోగోన్నతి (ప్రమోషన్) ప్రయోజనాలు కల్పించాలి. 3. అపార్ట్మెంట్లు, కమ్యూనిటీలకు జరిమానా:లి ప్రైవేట్ అపార్ట్మెంట్లు, గ్రేటర్ కమ్యూనిటీలలో వర్షపు నీరు రోడ్డుపైకి వస్తే భారీ జరిమానా విధించాలి. 4. పరిశ్రమల్లో ఐలా బాధ్యత:లి తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐలా) పరిధిలోని ప్రతి పరిశ్రమలో ఇంకుడు గుంతను తప్పనిసరి చేస్తూ ఐలా కమిషనర్ నోటీసులు జారీ చేయాలి.

## డివిజన్‌లో ముమ్మరంగా ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్

### కృష్ణ కుంజి అపార్టుమెంట్‌లో 80 శాతం ముగిసిన నమోదు ప్రక్రియ వారంలోగా వివరాలు సమర్పించి ఓటు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుంట సిద్దిరాములు పిలుపు



**కుత్బుల్లాపూర్, జూలై 27, (వార్తాప్రభ) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ప్రక్రియ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతోంది. మండల రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ ఐ) విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ), రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ఏ) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరుగుతూ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఇందులో భాగంగా బిఎల్ఏ రమణారావు ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ కుంజి అపార్టుమెంట్‌లో శరవేగంగా సర్వే పూర్తి చేసి 80 శాతం ఎన్యుమరేషన్ నమోదును పూర్తి చేశారు. అలాగే కుత్బుల్లాపూర్ పరిధిలోని కుంట వేణు, లావణ్యల ఆధ్వర్యంలో 56 శాతం నమోదు ప్రక్రియ పూర్తయింది. మరోవైపు సెంట్ మోసెస్ బూత్ పరిధిలో 55 శాతం నమోదు జరగ్గా, బూత్ సంఖ్య 511 నుండి 520 వరకు ఉన్న పరిధిలో 56 శాతం నమోదు పూర్తయినట్లు అధికారులు, ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా 132 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంట సిద్దిరాములు మాట్లాడారు. డివిజన్ పరిధిలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, చిరునామా మార్పులు మరియు తప్పుల సవరణ నిమిత్తం రాబోయే వారం రోజులలోగా ఎన్యుమరేషన్ ఫారమ్‌లను నింపి సంబంధిత బూత్ అధికారులకు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదయ్యేలా చూసుకోవాలని సూచించారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా సీసీ కెమెరాల పనితీరు, ఈవీఎం గోడౌన్‌కు అమర్చిన భద్రతా సీళ్లు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, వాటి నిర్వహణను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. తనిఖీ అనంతరం ఈవీఎం గోడౌన్ నిర్వహణ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంతకం చేశారు. అధికారులు కలెక్టర్‌కు గోడౌన్ భద్రతా ఏర్పాట్లు, నిర్వహణ వివరాలను వివరించారు.

## ఇంటింటికీ కూటమి ప్రభుత్వ పాలన

### తలుపురుపాడులో ప్రచార కార్యక్రమానికి శ్రీకారం




**సంగం జూలై 27 (వార్తాప్రభ ప్రతినిధి)** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సంగం మండలం తలుపురుపాడులో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. టీడీపీ మండల అధ్యక్షుడు బాణా శ్రీనివాసులు రెడ్డి సంగం సాగునీటి సంఘం అధ్యక్షుడు షేక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం అభివృద్ధిని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## చేజర్లలో అభివృద్ధి సంక్షేమంపై ఇంటింటి ప్రచారం



**చేజర్ల జూలై 27 (వార్తాప్రభ)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ విజయాలను గురించి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు ఆదేశాలతో చేజర్ల మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ రావి పెంచలరెడ్డి మాజీ సర్పంచ్ రావి లక్ష్మీనరసా రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ రావి కృష్ణారెడ్డి టీడీపీ నాయకులు తూమాటి పాపిరెడ్డి తుమ్మల మల్లెంకొండా రెడ్డి తూమాటి వీరారాఘవ రెడ్డి గడ్డం వెంకటరమణారెడ్డి బిఎల్ఏలు అరవ దామోదర్ రెడ్డి ఆత్మకూరు పెంచలయ్య తెలుగుయువత నాయకులు రావి కృష్ణారెడ్డి గడ్డం వెంకటకృష్ణా రెడ్డి బీసీ సెల్ నాయకులు రంపాటి ప్రసాద్ ఉడతా పెంచలయ్య మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, జూలై 27 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక ఎన్టీటీపీఎస్ ఏ కాలనీ క్రీడా మైదానంలో మైలవరం నియోజకవర్గ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను టీడీపీ రాష్ట్ర నాయకుడు జంపాల సీతారామయ్య సోమవారం ప్రారంభించారు. టాస్ గెలుపొందిన కేపీ 11 టీమ్ బౌలింగ్ ఎంచుకుంది. రెండు జట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులు, ప్రభుత్వ ఉద్యోగుల మానసిక ఉల్లాసం కోసం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి టీమ్ ఉత్తమ ప్రతిభ కనబర్చేందుకు పోటీ పడాలని కోరారు.

## పద్మశాలి కళ్యాణ మండప ఏర్పాటుకు చర్యలు



గుడివాడ,జూలై 27 (వార్తాప్రభ) : స్థానిక ఎన్టీవో భవనం నందు ప్రగడ కోటయ్య 110 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలని, త్వరలో పద్మశాలి సంక్షేమ సంఘం జిల్లా మీటింగ్ గుడివాడలో ఏర్పాటు చేస్తానని ఆ మీటింగ్లో నిర్మాణ దశలో ఉన్న కళ్యాణ మండపాన్ని పూర్తిచేసే విధంగా జిల్లా పెద్దలతో మాట్లాడి కళ్యాణ మండపాన్ని త్వరలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటారని సభాముఖంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం గుడివాడ ప్రముఖులు డాక్టర్ కొర్నిపాటి గణపతి, దూబ రాజేష్, పసును మోహన్ రావు, ఇమ్మంది త్రిమూర్తులు, శీలం ప్రకాష్, ముమ్మలేటి మంగరాజు, బొక్క నాగరాజు, బొశెట్ రాంబాబు, దామర్ల చత్రపతి, ఆకురాతి నాంచారయ్య, పంచమర్తి శీను, గుంటు రామకృష్ణ, నందన్ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



గుడివాడ,జూలై 27 (వార్తాప్రభ) : కార్గిల్ విజయ దివస్ సందర్భంగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గుడివాడ శాఖ ఆధ్వర్యంలో గానుగుల కిషోర్, గానుగుల రాజుల ఆధ్వర్యంలో స్థానిక ఎనిమిదవ వార్డు శ్రీ బాల కనకదుర్గ అమ్మవారి దేవస్థానం దగ్గర శంకర నేత్రాలయం వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని కంటికి సంబంధించిన 200 మంది పైచిలుకు ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా ఇచ్చారు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆపరేషన్లు కూడా ఉచితంగా చేసే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మాదల్ల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), గుడివాడ ఎసెంబ్లీ ఇన్చార్జి ఎర్రపోతు అర్జున్, జిల్లా కార్యదర్శి పిల్లి మురళీకృష్ణ, లింగం చిట్టిబాబు, శలంకాయల లీల కుమారి మచ్చ పద్మ, దేవరపల్లి చిన్న, షేక్ కరీము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి సారె వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో 139వ కార్యక్రమం..




గుడివాడ,జూలై 27 (వార్తాప్రభ) : తొలి ఏకాదశి మరియు ఆషాడ మాసం సందర్భంగా శ్రీ బాల కనకదుర్గమ్మ దేవి ఆలయం నందు అమ్మవారికి చీర సారే సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలందరూ పాల్గొని అమ్మవారికి అనేక రకాల స్వీట్స్ పళ్ళు సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకట ప్రసాద్ కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు కోశాధికారి బచ్చు ఉమామహేశ్వరరావు డిస్టిక్ కోఆర్డినేటర్ శేగు బబిత మరియొక డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు క్లబ్ సభ్యులు జూపూడి సంపూర్ణమ్మ ఈశ్వరరావు, గోళ్ళ మధులత, పోకూరి రాజేశ్వరి, వినాయకుని దేవస్థానం పాలకవర్గ సభ్యురాలు వీరమాచినేని శైలెజ, కంతేటి కమల సుశీల బచ్చు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బ్యాట్మెంటన్ టీంకు ఎంపికైన లక్ష్య విద్యార్థులు



కోడూరు,జూలై 27 (వార్తాప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడానికి అమరావతి ఛాంపియన్షిప్ అనే కార్యక్రమాన్ని సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించింది. అవనిగడ్డ లోని ఇండోర్ స్టేడియంలో అవనిగడ్డ నియోజకవర్గ అండర్ 17, 23 బ్యాట్మెంటన్ విభాగం పోటీలను నిర్వహించారు. కోడూరు గ్రామంలో ప్రముఖ విద్యా సంస్థ లక్ష్య స్కూల్ చెందిన విద్యార్థులు అవనిగడ్డ నియో జకవర్గ నుండి కృష్ణాజిల్లాలో జరిగే బ్యాడ్మింటన్ టీంకు సెలక్షన్ అయ్యారు. లక్ష్య స్కూల్లో ఎనిమిదో తరగతి చదివే కొండవీటి మనోతేజ్,కోట సుదర్శన్ అవనిగడ్డ నియోజకవర్గం నుండి బ్యాట్మెంటన్ టీమ్ కు ఎంపికయ్యారు . ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను లక్ష్య స్కూల్ కరస్పాండెంట్ విసంశెట్టి శివ నాగరాజు , నాగ సుబ్రహ్మణ్యం తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.



కీర్తిశేషులు కొనకళ్ళ వెంకటేశ్వరమ్మ నాలుగోవ వర్ధంతి సందర్భంగా కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య ఆధ్వర్యంలో మందపాడు నైట్ షెల్టర్ వృద్ధుల ఆశ్రమం వారికి నెలవారి పచారి సరుకులు బియ్యము కూరలు ఇచ్చి అన్నదానం చేసారు. ముఖ్య అతిధిగా గుడివాడ బిజెపి పార్లమెంటు కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు సూరే గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు జవ్వాజి గంగరాజు, బి తిరుపతయ, స్వామి రామ్మోహన్రావు, నాగరాజు, రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,జూలై 27 (వార్తాప్రభ) :

## డాక్టర్ హెలెనా వైద్య సేవలు అభినందనీయం..

● 3 ఏళ్లలో 2,600 కంటి ఆపరేషన్లు చేయడం అరుదైన రికార్డు.

● డాక్టర్ హెలెనాను ఘనంగా సత్కరించిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ శ్రీకృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్





గూడూరు,జూలై 27 (వార్తాప్రభ) : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కంటి వైద్యాధికారిణి డాక్టర్ హెలెన్ అందిస్తున్న వైద్య సేవలు ఎంతో అభినందనీయమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీన ప్రగతి సేవా సంస్థ మరియు శ్రీకృష్ణ సేవా సమితి ప్రతినిధులు కొనియాడారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ నాయకత్వంలో ఆసుపత్రి ప్రాంగణంలో డాక్టర్ హెలెన్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ... సాధారణంగా 20 ఏళ్ల కాలంలో చేసే 2,600 కి పైగా కంటి ఆపరేషన్లను డాక్టర్ హెలెన్ కేవలం మూడేళ్లలోనే పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. గత మూడేళ్లలో 20 వేల మందికి కంటి పరీక్షలు చేసి, 12 వేల మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేశారని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీన మాట్లాడుతూ... పెద్ద మెడికల్ కాలేజీలకు దీటుగా క్లిష్టమైన ఆపరేషన్లు చేసి నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని, ఆమె హస్తవాసి మంచిది కావడంతో నెల్లూరు నుంచి కూడా రోగులు వస్తున్నారని ప్రశంసించారు. శ్రీ కృష్ణ సేవా సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ... కంటి చూపు లేకపోతే సమాజంలో జీవించడం ఎంతో కష్టమని, అటువంటిది గూడూరు ప్రాంత పేద ప్రజల పాలిట డాక్టర్ హెలెనా గారు నేత్ర దైవంగా మారారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ ప్రసూన, వైద్య సిబ్బంది మరియు ప్రగతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదమూడేళ్ల కల సాకరమైంది..


–పదోన్నతి పొందిన డిగ్రీ అధ్యాపకులు




విజయవాడ, జూలై 27 (వార్తాప్రభ) : 13 సంవత్సరాలుగా జూనియర్ లెక్చరర్స్ గా పని చేస్తూ డిగ్రీ లెక్చరర్స్ గా పదోన్నతులు సాధించడానికి ఒక సంఘంగా ఏర్పడి మూడున్నర సంవత్సరాలుగా పోరాడుతున్న తమ కృషికి ఫలితం లభించలేదని ఏపీ జి ఇ ఏ సంఘ నాయకులు కె.ఆర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో తమ సమస్యకు పరిష్కారమైందనే సంతోషంతో డిగ్రీ లెక్చరర్స్ సంఘం సమావేశమై కృతజ్ఞతాభినందనలు తెలియజేసు కున్నామని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ లెక్చరర్ డాక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా పదవులకు నోచుకోక , ఎన్నో కష్టనష్టాలు కోర్చి సెక్రటేరి యట్, కమిషనరేట్ చుట్టూ తిరిగినా తమ సమస్యకు పరిష్కారం లభించలేదని అన్ని సంఘాల సహకారం తీసుకుని కోర్టు కేసు కూడా వేసి పోరాటం జరిపామని కాని పరిష్కారం లభించలేదు. తమ సమస్య గురించి కమిషనరేట్ లో వివరంగా చర్చించి తమ పదోన్నతికి నిస్వా ర్ధంగా కృషిచేసిన సూర్యనారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు . జూ జోన్ – 2 నుండి డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ తమ సమస్యను వారి సమ స్యగా భావించి తమకు పరిష్కారం చూపించినందుకు ధన్యవాదాలు తెలియ జేశారు . ఏ పీ జీ ఈ ఏ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి మాట్లాడు తూ ఒక నాయకుడు నిస్వార్ధంగా, నిష్పక్షపాతంగా నిర్భయంగా పనిచేస్తే ఎటువంటి ఫలితాలు సాధించవచ్చో తమ విజయం తెలియజేసిందని అన్నారు . జోన్ – 3 అధ్యక్షురాలు డాక్టర్ రెడ్డి నీలవేణి మాట్లాడుతూ జగతికి వెలుగుని ప్రసాదించే సూర్యుడు వలే తమ ప్రమోషన్ల పైన కమ్ముకున్న చీకట్లను తొలగించి తమ జీవితాల్లో కాంతి నింపినట్టు హర్షం వ్యక్తం చేశారు. సుధాకర్, సురేష్, వెంకన్న తదితర అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు తమకు ప్రమోషన్ లు వేగంగా జరిపిన భరత్ గుప్తాకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ ద్వారకా సాయి సేవా సమితి భక్తి ప్రవత్తులతో బాబా వారి సప్తాహ కార్యక్రమం

● ఆద్యంతము భక్తబృందాన్ని ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..





గుడివాడ,జూలై 27 (వార్తాప్రభ) : శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న బాబా వారి సప్తాహ కార్యక్రమంలో ఈరోజు మూడో రోజున.. బాబా వారి పూజ అభిషేకము యధావిధిగా భక్తులు పాల్గొని భక్తి ప్రపత్తులతో చేయడం జరిగినది. నిన్నటి మొన్నటి రోజున భగవద్గీత పారాయణము, భాగవత పారాయణము మరియు ప్రాతఃకాల పూజలతో పాటు యజ్ఞము మరియు సత్సంగము సాయంత్రం వరకు కొనసాగినవి. సోమవారం శ్రీ విజయ దుర్గ వెంకటేశ గానామృత సభ్యులు, పసుపులేటి ప్రదీప్ కాత్యాయని దంపతుల కళ్యాణంలో కూర్చోవడం జరిగినది. అద్భుతంగా కార్యక్రమం వేణుగోపాలస్వామి ప్రాంగణము నందు నిర్వహించడం జరిగినది. సుమారు 150 మంది సభ్యులు విచ్చేసి కార్యక్రమాన్ని తిలకించడం జరిగినది. కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ద్వారకా సాయి సేవా సమితి అధ్యక్షులు సీతారామస్వామి వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు తదుపరి, ఢిల్లీశ్వరరావు నాగేశ్వరమ్మ దంపతులు కోశాధికారి లక్ష్మీ అన్నదాన కన్వీనర్ వెంకటలక్ష్మి పార్వతమ్మ ఇతరులు హాజరై మరియు చింతలూరి సత్యనారాయణ, వారి సతీమణి ఉమాదేవి భాగవత పారాయణాన్ని నడిపించు చున్నారు. కుమారి జన్య, రజిత కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం చలువాది వెంకట మోహన్ రావు, ఎస్సై శ్రీనివాసరావు, బి.వెంకటేశ్వరరావు, కాత్యాయని దంపతులు, వెంకన్న బాబు కోన రామారావు మరడాని వెంకటేశ్వరరావు, కరెంట్ డిపార్ట్మెంట్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన నీట్ విద్యార్థులకుకోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

---సీనియర్ కామ్రేడ్ ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దలు వెంకట రత్నం



గన్నవరం,జూలై 27 (వార్తాప్రభ) : చనిపోయిన నీట్ విద్యార్థులకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలి సీనియర్ కమ్యునిస్టు ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దు వేంకట రత్నం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఉదయం సీపిఐ జాతీయ పార్టీ పిలుపు మేరకు గన్నవరం అంబేద్కర్ విగ్రహం వద్ద సీపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా పెద్దు వెంకట రత్నం మాట్లాడుతూ నీట్ విద్యార్థులు చనిపోయిన కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని పెద్దు డిమాండ్ చేశారు నీట్ అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు చేసి బాధ్యతలు కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఢిల్లీ లో జరిగిన విద్యార్థులపై పోలీసు కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులు న్యాయ మైన కోరికలు పోరాడుతుంటే వాటిపై స్పందించకుండా పోలీసులతో దమనకాండ తో ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ నాయకులు చాగంటి పాటి వెంకటేశ్వర రావు, కటేవరపు విజయరావు, రామ్మోహన్,వేంగల శివయ్య, రాజేష్ , ఉంగరాల రామారావు, రాజరపు తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేదలకు డాక్టర్ బాబు సేవలు ఎనలేనివి...





గుడ్లవల్లేరు,జూలై 27 (వార్తాప్రభ) : నిరు పేదలకు ఇంటింటికీ అన్నదాన క్యారేజీలను అందించిన గుడివాడ ఏఎంసీ మాజీ చైర్మన్ దివంగత కొసరాజు వెంకటాద్రి చౌదరి(డాక్టర్ బాబు) సేవలు ఎనలేనివని గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ కొనియాడారు. డాక్టర్ బాబు జయంతి వేడుకలను సోమవారం గుడ్లవల్లేరులో రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి, కొసరాజు సేవా సమితి అధినేత కొడాలి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు విగ్రహానికి మాజీ జెడ్పీటీసీ కొసరాజు బాపయ్యచౌదరి (చిట్టిబాబు) పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొసరాజు అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక లయన్స్ సేవాభవన్లో కొసరాజు పేరిట నిరుపేదలకు అన్నదానం చేపట్టారు. తొలుత డాక్టర్ బాబు చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పోలవరపు వెంకట్రావు, జిల్లా టీడీపీ నేత గోవాడ శివ, లయన్స్ అధ్యక్షుడు కల్యాణపు నవాబు, టీడీపీ నేతలు వల్లభనేని సుబ్బారావు, అట్లూరి ప్రసాద్, పరంధామయ్య, అనిల్, శ్రీధర్, చిట్టిబాబు, చాపరాల బాలాజి, రాజా, పెన్నేరు రమేష్, అడుసుమిల్లి చిట్టిబాబు, దివ్యా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి భారత రత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం

- జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎమ్. ఎస్ బేగ్



విజయవాడ, జూలై 27 (వార్తాప్రభ) : భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, మిస్సైల్ మ్యాన్, భారత రత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా విజయవాడలోని ఠాగూర్ మెమోరియల్ లైబ్రరీ నందు ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎం.ఎస్. బేగ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కలాం దేశాభివృద్ధి దృక్పథం, విజ్ఞాన శాస్త్రానికి చేసిన అపూర్వ సేవలు, యువతకు అందించిన స్ఫూర్తిదాయక సందేశాల గురించి వివరించారు. కలలు కనండి, ఆ కలలను నిజం చేసుకునే వరకు ఆగకండి అనే డాక్టర్ కలాం సందేశాన్ని ప్రతి యువకుడు జీవిత లక్ష్యంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, డాక్టర్ కలాం దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసిస్తూ, విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్వం ద్వారానే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని నిరంతరం ప్రేరణనిచ్చారని పేర్కొన్నారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, గొప్ప గురువుగా ఆయన చేసిన సేవలు ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని, ఆయన రచనలు, ఆలోచనలు, విలువలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. పుస్తక పఠనం, శాస్త్రీయ దృక్పథం, దేశభక్తి వంటి విలువలను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని, డాక్టర్ కలాం ఆశయాలకు అనుగుణంగా యువత తమ ప్రతిభను దేశాభివృద్ధికి అంకితం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఉమారాణి, సిబ్బంది వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, నాగేశ్వరరావు, విద్యార్థులు, పాఠకులు పాల్గొని డాక్టర్ కలాం కి నివాళులర్పించారు.

## మానవత చాటిన కలిదిండి మానవతా శాఖ..



గుడివాడ,జూలై 27 (వార్తాప్రభ) : మానవత మానవతను చాటుకుంది కలిదిండి మానవతా శాఖ.. సోమవారం పడమటి పాలెం వాస్తవ్యులు శివ చంద్రయ్య కుమారుడు శివ వెంకన్న బాబు పుట్టుక నుంచే అంగవైకల్యంతో జీవనం సాగిస్తూ వచ్చారు నా ఆరోగ్య కారణాలుత్యం మరణించారు ఈ విషయం తెలిసిన వెంటనే మానవ కలిదిండి శాఖ వారు పడమటిపాలెం వెళ్లి శివ వెంకన్న బాబు గారి భౌతికథ దేహాన్నికి నివాళులర్పించి వాళ్ల కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి వాళ్ళ కుటుంబ దిన పరిస్థితి చూసి భౌతిక దేహాన్ని ఖననం చేయుటకు మట్టి ఖర్చులు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది చైర్మన్ పెదేటి వివేక్, కన్వీనర్ గోదావరి సత్యనారాయణ, ట్రెజరర్ ప్రత్తి శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ మెంబర్ మారిపోయిన రత్నారావు మరికొందరు సభ్యులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## పి ఎం ఫసల్ భీమా యోజనను ఉపయోగించుకోండి



నందిగామ,జూలై 27 (వార్తాప్రభ) : ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రైతులకు ఎలాంటి నష్టం జరిగినా ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సూచన మేరకు నియోజకవర్గంలోని రైతు సోదరులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద తమ పంటలకు తప్పనిసరిగా బీమా చేయించుకోవలసిందిగా తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిది మరియు నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మిర్చి, వరి, మొక్కజొన్న, పెసర పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మిర్చి పంటకు: ఆగస్టు 15 వరకు,వరి, మొక్కజొన్న, పెసర పంటలకు జులై 31 వరకు ఆఖరి తేదీలనీ జ్వాలా ప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కంచికచర్ల, వీరులపాడు మండలాల రైతులు ఇప్పటికే అధిక సంఖ్యలో పంటల బీమా చేయించుకున్నారు. అలాగే నందిగామ, చందర్లపాడు మండలాల రైతులు కూడా గడువు ముగియకముందే తమ పంటలకు బీమా చేయించుకొవాలని జ్వాలా ప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## జింజేరు లో ఇంటింటికీ టీడీపీ




పెడన,జూలై 27 (వార్తాప్రభ) : పెడన మండలం జింజేరు గ్రామంలో కుటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి సంక్షేమం డోర్ టు డోర్ క్యాంపెనింగ్ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ స్థానిక నాయకులతో పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా శలపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగామండల ప్రజలకుశాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పల్లె పండగల కార్యక్రమంలో భాగంగా వేలాది కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులకు మహర్దశ కల్పించారని ఎస్సీలకు వర్గీకరణ తో సామాజిక న్యాయం ఎస్సీ ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూట్ టాప్ 269 అన్నా క్యాంటీన్లో ద్వారా ఐదు రూపాయలకే పేదలకు భోజనం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

# గ్రావెల్ లారీలతో రహదార్లు ధ్వంసం

- గ్రావెల్ లారీలను అడ్డుకున్న గరువు మాలపల్లి, భీమవరప్పాడు గ్రామస్తులు
- రహదారి బురదగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని గ్రామస్తుల ఆవేదన
- రోడ్డు పూర్తిగా అభివృద్ధి చేయకుండా గ్రావెల్ లారీలు తిరుగుతున్నాయంటూ గగ్గోలు
- గ్రావెల్ లారీల నుంచి వచ్చే శబ్దాలతో నిద్ర కూడా పట్టడంలేదంటున్న గరువు మాలపల్లి గ్రామస్తులు
- సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదంటున్న గ్రామస్తులు




ప్రభుత్వ గుట్ట పోరంబోకు భూములను తక్కువ ధరకు లీజుకు తీసుకొని నిబంధనలు తుంగలో తొక్కి లారీలతో గ్రావెల్ మట్టిని యదేచ్ఛగా తరలిస్తున్నారు.ఈ లారీల వల్ల రహదారులు ధ్వంసం అవుతున్నాయి.గ్రామీణ ప్రాంతాలలో మెటల్ రోడ్లు సైతం గ్రావెల్ లారీల తాకిడికి దెబ్బతింటున్నాయి.దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యా నికి గురవుతున్నారు. వివరాలలోకి వెళితే.....

**జి.కొండూరు,జూలై 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం కోడూరు శివారు గరువు మాలపల్లి గ్రామానికి కి ఆనుకొని ఉన్న మెటల్ రోడ్డులో గ్రావెల్ లారీలు తిరగడంతో రోడ్డు ధ్వంసం అవుతుందని సోమవారం ఉదయం వెల్లటూరు గ్రామ శివారు భీమవరప్పాడు,గరువు మాలపల్లి గ్రామస్తులు గ్రావెల్ లారీలను అడ్డుకుని నిలుపు దల చేశారు. గ్రావెల్ లారీలను నియంత్రించి రోడ్డు పాడవకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ గ్రావెల్ తవ్వకాలను ఆదుపు చేసి బాధ్యు లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.వెల్లటూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఆర్.ఎస్. నంబర్ 647 గుట్ట పోరంబోకు లో ఉన్న 9.30 ఎకరాల భూమిని గ్రావెల్ తోలుకునేం దుకు పసుపులేటి రమాదేవికి ప్రభుత్వం నుంచి అనుమతులు లభించాయి.అయితే మండలం కోడూరు శివారు గరువు మాలపల్లి గ్రామానికి కి ఆనుకొని ఉన్న మెటల్ రోడ్డులో నుంచి లారీలు గ్రావెల్ క్వారీకి వెళ్లాల్సి ఉంది. అయితే గ్రావెల్ క్వారీ యజమానులు రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన తర్వాత మాత్రమే గ్రావెల్ లారీలు తిరుగుతాయని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మెటల్ రోడ్డును కొంత దూరం మేర వెడల్పు చేసి నామాత్రంగా గ్రావెల్ పరిచి చదును చేశారు. ఈ రహదారి టన్నులకొద్దీ గ్రావెల్ తో నడిచే లారీల సామర్థ్యానికి తట్టుకునే శక్తి లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆదివారం సాయంత్రం పడిన కొద్దిపాటి వర్షానికి లారీలు రాకపోకలతో రహదారి బురదగా మారిపోయిం దనీ,ఆ బురద రోడ్డులో ద్విచక్ర వాహనంపై వెళుతుంటే జారి పడిపోతున్నామని గరువు మాలపల్లి, భీమవరప్పాడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకుండా గ్రావెల్ లారీలు తిరగడా నికి వీలులేదని గ్రామస్తులు పట్టుబట్టారు. గ్రావెల్ లారీలకు అడ్డుగా నిలబడ్డారు. రాత్రి వేళ లారీల శబ్దానికి నిద్ర కూడా పట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. రహదారిపై దుమ్ము మొత్తం ఇళ్లల్లోకి వచ్చి చేరుతుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాఅధికారు లు స్పందించి రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, దుమ్ము ధూళి నుంచి కాపాడాలని గరువు మాలపల్లి, భీమవరప్పాడు గ్రామస్తులు కోరుతున్నారు.

# గంగుల కృష్ణవంశీ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి



**నూజివీడు,జూలై 27 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం సుంకోళ్ళ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో స్వర్గస్తులైన కృష్ణవంశీ వివరాలు తెలుసుకొని, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పేరు పేరున అందరినీ పలకరించి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్ధసాహరధి. కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండ దండగా ఉంటుందని అన్నారు.ప్రభుత్వం తరపున వచ్చే వివిధ పథకాలు ఇతర సహాయం అందేలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కృష్ణవంశీ పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించిన మంత్రివర్యులు వెంట నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ అక్షరదీపం వేల ఆశయాలకు వెలుగు

- అమ్మ అసోసియేషన్ చేయూతతో ఉజ్వల భవిష్యత్తు వైపు అడుగులు వేయండి
- అమ్మ స్ఫూర్తితో మరింత మంది స్వచ్ఛందంగా ముందుకు రండి
- పేదల జీవితాల్లో వెలుగులు నింపడంలో భాగస్వాములు కండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**విజయవాడ, జూలై 27 (వార్తాప్రభ) :** విద్య అనేది ఎవరూ దోచుకోలేని సంపదని.. ఒక విద్యార్థికి అందించే సహాయం ఒక కుటుంబ భవిష్యత్తును వెలిగించే దీపమని... ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) అందించే చేయూతతో విద్యార్థుల కలలకు రెక్కలు వస్తాయని భవితకు భరోసా ఇస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ఆధ్వర్యంలో ఆదివారం నగరం లోని అమ్మ



కళ్యాణ మండపంలో నిర్వహించిన విద్యార్థినీవిద్యార్థులకు ఉపకార వేతనాలు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోట్ పుస్తకాలను పంపిణీ చేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి పెట్టడం అంటే దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారు. ప్రభుత్వంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన ఉత్తీర్ణతా శాతం ఇందుకు నిదర్శనమన్నారు. ఆర్థిక పరిస్థితులు విద్యకు అడ్డంకిగా మారకుండా వివిధ పథకాల ద్వారా విద్యార్థులకు చేయూత అందిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలను ప్రభుత్వం విస్తృతం చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విజ్ఞానం, సాంకేతికత, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచిం చారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన విజయానికి మూలస్తంభాలని, నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలని అన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 విధానం ద్వారా పేద కుటుం బాలను ఆర్థికంగా బలోపేతం చేయడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు. జిల్లాలో దాదాపు 70 వేల బంగారు కుటుంబాలకు 7,000 మంది మార్గదర్శులు ద్వారా చేయూత లభిస్తోందని తెలిపారు. అమ్మ సంస్థ తరహాలో ఎంతోమంది వ్యక్తిగతంగా, సంస్థల పరంగా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కొందరు పారిశ్రామికవేత్తలు కూడా పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేయి కలుపుతున్నారన్నారు. కుటుంబాలు ఆర్థికంగా బలపడితే పిల్లల చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఆంధ్ర మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) అధ్యక్షులు గారపాటి సతీష్ బాబు మాట్లాడుతూ సభ్యుల సహకారం తీసుకుని సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం విద్యార్థుల విద్యాభివృద్ధికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 425 మంది విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో రూ. 21.30 లక్షలు, రూ. 60 వేల విలవగల నోట్ బుక్స్ ను అందజేస్తున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమం కింద విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం 16 లక్షలతో విశ్రాంతి భవనం నిర్మించి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు చేయూత అందించే కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో బోయపాటి శివరామకృష్ణయ్య నగర పాలక సంస్థ పాఠశాలను 2014 సంవత్సరంలో దత్తత తీసుకుని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న పి 4 కార్యక్రమానికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి అన్నే శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జి.వి.సుబ్బారావు, డి.దుర్గాప్రసాద్ సంయుక్త కార్యదర్శి కె.దుర్గా మల్లికార్జునరావు, కార్యవర్గ సభ్యులు టి.రమేష్ బాబు, వై.శివరామకృష్ణ, ఆర్ శ్రీనివాసరావు, పి.వెంకటరావు, సయద్ వలి భాషా, వై.శివరామ కృష్ణ, ఎన్ . సీతారామ ప్రసాద్, టి.సాంబశివరావు, బి.సుధాకర్, కె.వెంకటేశ్వర రావు, గురుజిత్ సింగ్ సహాని, రామ కోటేశ్వరరావు సభ్యులు, మాజీ కార్యవర్గ సభ్యులు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ఎల్ఆర్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానంపై అవగాహన కార్యక్రమం

- ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలి
- రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి




**నూజివీడు/ఏలూరు,జూలై 27 (వార్తాప్రభ) :** ఎల్ ఎల్ ఆర్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధానం పై అవగహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి అర్హులైన వారికి అందజేసిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ అవగాహన కార్యక్రమంలో ముఖ్యంగా యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. సారథి (ఘ్రుతీష్ట్రఅ) వెబ్‌సైట్ ద్వారా లెర్నర్ లైసెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్లాట్‌ను ఎలా బుక్ చేసుకోవాలి, అవసరమైన పత్రాలను ఎలా అప్‌లోడ్ చేయాలి, ఫీజులను ఎలా చెల్లించాలి వంటి అంశాలను వారి మొబైల్ ఫోన్ ద్వారానే స్వయంగా చేసుకునే విధానాన్ని ప్రత్యక్షంగా వివరించి అవగాహన కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా స్వయంగా తమ లైసెన్స్ సంబంధిత సేవలను పొందవచ్చన్నారు. ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని ప్రాణం విలువైనదని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందడం ద్వారా రోడ్డు భద్రత మెరుగుపడి, రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడుతుంది. ముఖ్యంగా యువతకు డ్రైవింగ్ లైసెన్స్ పొందే ప్రక్రియ సులభతరం కావడంతో పాటు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుంది. ప్రజలు, ముఖ్యంగా యువత, ఈ అవగాహన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ దొరికాడు

**నిందితుడిని అరెస్టు చేసి మూడు సుజుకీ యాక్సెస్ స్కూటీలను స్వాధీనం చేసుకున్న పోలీసులు**



**జి.కొండూరు,జూలై 27 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామ పరిధిలో కొంతకాలంగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగ తనాల కేసులను జి.కొండూరు పోలీసులు పెట్టకేలకు ఛేదించారు. ఒక నిందితుడి ని అరెస్టు చేసి, అతని దగ్గర ఉన్న మూడు సుజుకీ యాక్సెస్ స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు.జి.కొండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె సతీష్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం,జి.కొండూ రు గ్రామానికి చెందిన చినుగుని అజయ్ బాబు (27) గత కొంతకాలంగా జి.కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల దొంగతనాలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైందనీ,స్టేషన్ పోలీసు సిబ్బంది అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి దొంగిలించబడిన 3 సుజుకి యాక్సెస్ స్కూటీల ను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.అరెస్టు చేసిన నిందితుడిని రిమాండ్ నిమిత్తం నూజివీడు సబ్ జైలు కి పంపించడం జరిగిందని ఎస్ఐ సతీష్ కుమార్ తెలియజేశారు.ఈ దొంగతనాల కేసుల ఛేదనలో చురుకుగా పనిచేసిన జి.కొండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.సతీష్ కుమార్ ని మరియు పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

**ద్విచక్ర వాహనాల భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదు:ఎస్ఐ సతీష్ కుమార్..**

ద్విచక్ర వాహనాల భద్రత విషయంలో వాహన యజమానులు నిర్లక్ష్యం వహించొద్దని స్థానిక ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. వాహనాల దొంగతనాలకు లేదా ఇతర నేరాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రదేశాలలో పార్క్ చేసి, తప్పనిసరిగా హ్యాండిల్ లాక్/ఇతర భద్రతా పరికరాలను ఉపయోగించాలని సూచించారు. వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిర్లక్ష్యంగా ఉంచకుండా అప్రమ త్తంగా ఉండాలన్నారు.తమ పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల సంచారం గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత, ఆస్తుల పరిరక్షణకు జి.కొండూరు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఎస్.ఐ తెలిపారు.

# పునాదిపాడులో బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన.... మంత్రి లోకేష్





**కంకిపాడు,జూలై 27 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ,కళాకారుల నృత్యాలు, డప్పు వాయ్ ద్యాలు, బాణాసంచెలతో కూటమి నాయకులు మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికారు. అడుగడుగున జనసంద్రంతో ఉక్కిరిచిన ప్రజలకు అభివాదం చేసుకుంటూ ర్యాలీ కొనసాగించారు. కంకిపాడు మండలం పునాదిపాడులో పోలవరపు మాధవరావు, ఇతర కుటుంబ సభ్యుల విరాళం తో రూ.1.20 కోట్లు వెచ్చించి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కళాశాల లేబరేటరీలను పరిశీలించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో సంభాషించారు. బాగా చదువుకోవాలని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. అనంతరం దాత కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులను కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, ఇతర ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, కలెక్టర్ డీకే బాలాజీ, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌కు విశేష స్పందన 187 వినతులు స్వీకరణ, వినతుల పరిష్కారంలో ఆలస్యం సహించేది లేదు

- పెండింగ్ అర్జీలను వెంటనే డిస్పోజ్ చేయాలి
- రైతులకు ఎరువుల సరఫరాపై ప్రత్యేక పర్యవేక్షణ --
- స్పెషల్ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలి
- ఎన్టీఆర్ జిల్లాకు పెట్టుబడులు, పరిశ్రమలు ఆకర్షించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ




**విజయవాడ,జూలై 27 (వార్తాప్రభ) :** విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)' కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై వినతిపత్రాలు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 187 వినతులు అందగా, వాటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందిన 51 వినతులు నమోదయ్యాయి. అలాగే ఎం ఏ యు డి – 32, పోలీస్ –25, పంచాయతీరాజ్ – 18 వినతులు నమోదు కాగా, మిగిలిన శాఖలకు సంబంధించి ఏడు నుండి ఒకటి వరకు వినతులు నమోదు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న వినతులను వెంటనే పరిశీలించి పరిష్కరించిన అనంతరం ఆన్‌లైన్‌లో డిస్పోజ్ చేయాలని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం సహించేది లేదని హెచ్చరించారు. అధికారులు పిజిఆర్ఎస్ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, పెండింగ్‌లో ఉన్న వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, భూ వివాదాలు, సర్వే సమస్యలు వంటి ప్రజలకు నేరుగా సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి గ్రీవెన్స్ నిర్దేశిత సమయపరిమితిలో పూర్తి కావడంతో పాటు, అర్జీదారునికి సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలాల వారీగా నియమించబడిన స్పెషల్ అధికారులు ఆయా మండలాలను సందర్శించి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు, ప్రతికూల నివేదికలు రాకుండా చూడాలని, అవసరమైన ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పరిశ్రమలు స్థాపించాలనుకునే పారిశ్రామికవేత్తలకు జిల్లా పరిశ్రమల సమావేశం సమయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయించి, అనంతరం భూమి కేటాయింపునకు అవసరమైన దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియపై పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదేనని పేర్కొంటూ, బుధవారం మధ్యాహ్నానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, పెట్టుబడిదారుల్లో ఇంకా కొంత సందిగ్ధత నెలకొని ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎంఎస్ఎంఈ సమావేశంలో అనేక మంది పారిశ్రామికవేత్తలు ఎక్కడ సంప్రదించాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశాలపై సందేహాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు ఆకర్షించాలంటే సంబంధిత అధికారులందరికీ పెట్టుబడుల ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. కొత్తగా పరిశ్రమలు స్థాపించాలనుకునే వారిని, స్టార్టప్ వ్యవస్థాపకులను ప్రోత్సహించాలని, వారిని జీఎం–డీఐసీ లేదా సంబంధిత ఇన్వెస్ట్‌మెంట్ డెస్క్ అధికారులతో అనుసంధానించాలని ఆదేశించారు. పరిశ్రమలకు అందుబాటులో ఉన్న లేఅవుట్లు, ప్లాట్లు, భూముల వివరాలు ఎప్పటికప్పుడు ఏపీఐఐసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెట్టుబడుల పురోగతిపై ప్రతి వారం ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంతమంది పెట్టుబడిదారులు సంప్రదించారు, వారి అవసరాలు ఏమిటి, ఏ దశలో ప్రతిపాదనలు ఉన్నాయనే వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. విశాఖపట్నంలో కుదిరిన ఎంఓయూల ద్వారా ఎన్టీఆర్ జిల్లాకు పలు పరిశ్రమలు, టూరిజం ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని, వాటికి అవసరమైన అనుమతులను వేగంగా జారీ చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందుతున్న ఫిర్యాదులపై అధికారులు అత్యంత బాధ్యతతో స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు అర్జీదారులను స్వయంగా సంప్రదించి, వారి సమస్యలను తెలుసుకున్న అనంతరమే ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. అర్జీదారునితో మాట్లాడిన తేదీ, సమయాన్ని కూడా నివేదికలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. 1100 టోల్ ఫ్రీ సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఆ నంబర్‌కు వచ్చే ప్రతి కాల్‌కు సంబంధిత అధికారులు సరైన విధంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీనరసింహ, పీజీఆర్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# ఎన్‌టీపీసీ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం!!

- సీఎస్ఆర్ నిధులు స్థానికానికే
- ఎన్‌టీపీసీ బాధ్యత నిర్ధారించాలి
- 35వ డివిజన్‌లో అభివృద్ధి పనులు
- మేయర్ మహంకాళి స్వామి





**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 27 (వార్తాప్రభ):**రామగుండం నగరంలోని ఎన్‌టీపీసీ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి బాధ్యత సంస్థపైనే ఉందని నగర మేయర్ మహంకాళి స్వామి స్పష్టం చేశారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా సోమవారం 35వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో స్థానిక కార్పొరేటర్ తోట మమతతో కలిసి పర్యటించిన ఆయన, కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ నిధులు ప్రభావిత ప్రాంతాలకు వినియోగం కాకుండా ఇతర ప్రాంతాలకు మళ్లినా అప్పటి పాలకులు పట్టించుకోకపోవడంతో ఈ ప్రాంతాలు కనీస మౌలిక వసతులకు కూడా నోచుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్యేగా రాజ్ ఠాకూర్ ఎన్నికైన తర్వాతే సీఎస్ఆర్ నిధులు స్థానిక అభివృద్ధికే ఖర్చవుతున్నాయని పేర్కొన్నారు. వార్డు పర్యటనలో డివిజన్‌లోని పలు సమస్యలను గుర్తించి నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరచి పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా స్వచ్ఛ ఆటోకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ నవీన్, ఏఈ తేజస్విని, ఆర్ఐ ఖాజా, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, మెప్మా సీఓ శ్వేతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు.

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,జూలై 27 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ ఆరేకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించండి.

**- అధికారులకు జోనల్ కమిషనర్ ఆదేశం**




**శేరిలింగంపల్లి,జూలై 27 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి, సంబంధిత అధికారులతో కలిసి వాటిని పరిశీలించారు. పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన జోనల్ కమిషనర్, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా, సమర్థవంతంగా పరిష్కరించి ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్యమని నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు.

## సీనియర్ కమ్యూనిస్టు నాయకురాలు మల్లమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేపలగడ్డ సీనియర్ కమ్యూనిస్టు నాయకురాలు చెన్నబోయిన (నంబర్ మల్లమ్మ)ను కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివరావు సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లమ్మ ప్రజా ఉద్యమాలు, కార్మిక సంక్షేమం కోసం చేసిన సేవలను ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె పోషించిన పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ సుజాతనగర్ మండల కార్యదర్శి కుమారి హనుమంతరావు సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ భూక్య దస్రు సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు తాళ్ల వెంకటేశ్వరరావు జక్కుల రాములు సిపిఐ సుజాతనగర్ టౌన్ సెక్రెటరీ బొడ్డు కేశవరావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక బాధ్యతల గురించి అవగాహన కల్పించాలి

**రాష్ట్ర సేవికా సమితి అఖిల భారత కార్యకారిణి ప్రతినిధి మండలి సమావేశాలు**

**హైదరాబాద్ :జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏ దేశ భవిష్యత్తు అయినా దాని జనాభాపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల, జనాభా అసమతుల్యత అనేది ఒక తీవ్రమైన, సున్నితమైన సమస్య. భారతదేశంలో జనాభాను నియంత్రించడానికి అనేక దశాబ్దాలుగా అమలు చేసిన వివిధ చర్యలు జనాభా పెరుగుదల రేటును గణనీయంగా తగ్గించాయి. అయితే, జనాభా కేవలం ఒక గణాంకం కాదు, అది ఒక సమాజం యొక్క గుర్తింపు. భారతదేశంలో పెరుగుతున్న జనాభా అసమతుల్యత దాని గుర్తింపును నాశనం చేయడమే కాకుండా దాని ఉనికికే ముప్పుగా పరిణమిస్తోంది. హిందూ జీవన తత్త్వస్ఫూర్తితో అభివృద్ధి చెందిన అన్ని మతాల పట్ల గౌరవం, వసుధైక కుటుంబం వంటి సద్గుణాలతో భారతదేశానికి గుర్తింపు ఉంది. ప్రధానమంత్రి ఆర్థిక సలహా కమిటీ ప్రకారం, 1951లో 84.68 శాతంగా ఉన్న హిందూ జనాభా 2015 నాటికి 78.06 శాతానికి తగ్గింది. ముస్లిం జనాభా 1950లో 9.84 శాతం నుండి 2015 నాటికి 14.09 శాతానికి పెరిగింది. ఇతర సమూహాలలో వృద్ధి నామమాత్రంగానే ఉంది. వివిధ వర్గాల జనాభా నిష్పత్తులలో వస్తున్న మార్పులను బట్టి చూస్తే, జనాభా నియంత్రణ విధానాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉన్నట్లు కనిపిస్తోంది. హిందూ జనాభా క్షీణించిన రాష్ట్రాలను చూడటం ద్వారా భవిష్యత్తును సులభంగా ఊహించవచ్చు. మొత్తం కాశ్మీర్ లోయ, బెంగాల్, బీహార్, కేరళలోని కొన్ని జిల్లాలు మరియు అస్సాంలోని ముస్లిం-మెజారిటీ జిల్లాలలో మత సామరస్యం కుప్పకూలింది. ఈ అసమతుల్యత అప్పటికే భారతదేశ సమగ్రతకు ముప్పుగా పరిణమించి, 1947లో భారతదేశ విభజనకు దారితీసింది. జనాభా అసమతుల్యత నిర్దిష్ట ప్రాంతాలలో స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, భాష మరియు సామాజిక సామరస్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లోకి రోహింగ్యాలు మరియు బంగ్లాదేశీయుల అక్రమ చొరబాటు కూడా ఈ అసమతుల్యతకు ఒక ప్రధాన కారణం. ఇది స్థానిక పౌరుల ఉపాధి, భూమి మరియు సహజ వనరులపై ప్రభావం చూపుతుంది. జనాభా అసమతుల్యత అంతర్గత భద్రత, సార్వభౌమాధికారానికి ముప్పును పెంచుతుంది. అంతేకాకుండా, సంఖ్యాపరమైన ప్రభావాన్ని పెంచుకోవడానికి జరుగుతున్న ప్రయత్నాలు జనాభా అసమతుల్యతను మరింత పెంచుతున్నాయి. మతమార్పిడి మరియు లవ్ జిహాద్ కూడా జనాభా అసమతుల్యత నిష్పత్తిలో మార్పుకు కారణాలుగా పరిగణించబడుతున్నాయి. ఇది ఒక సున్నితమైన విషయం, దీని పరిష్కారం గురించి మనమందరం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ జనాభా అసమతుల్యత పట్ల హిందూ సమాజం కూడా మేల్కొనాలి. నేడు, ఉన్నత విద్యావంతులైన హిందూ యువత ఆర్థిక లాభం కోసం కుటుంబ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆలస్యంగా వివాహాలు చేసుకోవడం, పిల్లల పెంపకం బాధ్యతలను తప్పించుకోవడం, పిల్లలు కనకపోవడం లేదా ఒక్క బిడ్డను మాత్రమే కనడం వంటి అనేక కారణాలు జనాభా క్షీణతకు దోహదపడుతున్నాయి. అంతేకాకుండా, ప్రభుత్వ విధానాల కారణంగా కొన్ని వర్గాలు పిల్లల జననాన్ని తగ్గిస్తుండగా, మరికొన్ని వర్గాల వారు ఒకటి కంటే ఎక్కువసార్లు వివాహం చేసుకుని ఎక్కువ మంది పిల్లలను కంటున్నారు. ఇది కూడా జనాభా అసమతుల్యతకు ఒక కారణం. సమాజంలో కుల వివక్షను సృష్టించడం, మత మార్పిడులను ప్రోత్సహించడం, హిందువులుగా



గుర్తించుకోవడానికి నిరాకరించడం, మాతృత్వాన్ని పురోగతికి అడ్డంకిగా భావించడం, "డింక్" కుటుంబం వంటివి కూడా జనాభా అసమతుల్యతకు దోహదపడే అంశాలు. నేడు భారతదేశం ఒక యువ దేశం. రాబోయే 50 ఏళ్లలో, ఈ జనాభా వృద్ధాప్యానికి చేరుకుంటుంది. పిల్లలు పుట్టకపోతే, భారతదేశ యువ జనాభా తగ్గిపోతుంది. నేటి యువతకు వారి వృద్ధాప్యంలో అండగా నిలిచే తరం లేకపోవడం కూడా సామాజిక వ్యవస్థ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. దేశంలో పెరుగుతున్న క్రైస్తవ, ముస్లిం మత మార్పిడులు, లవ్ జిహాద్, చొరబాట్లను అత్యంత కఠినమైన చట్టాలు చేసి తక్షణమే అరికట్టాలని రాష్ట్ర సేవికా సమితి ప్రతినిధి మండలి ప్రభుత్వాన్ని కోరుతోంది. చొరబాట్లను నివారించడానికి సరిహద్దుల్లో కూడా తగిన ఏర్పాట్లు చేయాలి. విదేశీయుల అక్రమ ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించాలి. వారిని అడ్డుకోవడం,వారిని గుర్తించి, బహిష్కరించడం అన్ని ప్రభుత్వాలకు రాజ్యాంగపరమైన నైతిక బాధ్యత. సుప్రీంకోర్టుచే నియమించబడిన హజారికా కమిషన్ ఈశాన్య ప్రాంతంలో బంగ్లాదేశీయుల చొరబాటు ఫలితంగా 2047 నాటికి స్థానిక పౌరులు అల్పసంఖ్యాకులుగా మారిపోతారని స్పష్టంగా పేర్కొంది. హిందువుల పట్ల జిహాదీల దురాక్రమణ విధానం ఆ ప్రాంతాలలో అసమానతలను వేగంగా పెంచుతోంది. భవిష్యత్ సవాళ్ల గురించి మన భవిష్యత్ తరాలను మేల్కొల్పి, వారికి సరైన సమయంలో వివాహం, సంతానోత్పత్తి, సామాజిక బాధ్యతల గురించి అవగాహన కల్పించాలని రాష్ట్ర సేవికా సమితి సమాజానికి పిలుపునిస్తోంది. కుల లేదా వర్గ ఆధారిత రాజకీయాలకు బదులుగా, అన్ని వర్గాలలో విద్య, మహిళా సాధికారత మరియు ఆర్థికాభివృద్ధి ద్వారా సమాజాన్ని మేల్కొల్పి, సాధికారత కల్పిద్దాం. జనాభా అసమతుల్యతకు గల అన్ని కారణాలను గుర్తించి, ఈ తీవ్ర సంక్షోభం నుండి దేశాన్ని కాపాడటానికి చట్టపరమైన చర్యలు చేపట్టి, మన సామాజిక బాధ్యతలను నెరవేర్చాలి. భారతదేశంలో జనాభా అసమతుల్యత యొక్క కారణాలు మరియు పరిణామాలపై రాష్ట్ర సేవికా సమితి ప్రతినిధి మండలి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల కోసం ఏకరీతి జాతీయ జనాభా విధానాన్ని అమలు చేయాలని అన్ని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలను కోరుతోంది. జనాభా అసమతుల్యత వల్ల తలెత్తే సమస్యలను తొలగించి, భారతదేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించే ఏకరీతి పౌర స్మృతిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఈ అఖిల భారత కార్యకారిణి మరియు ప్రతినిధి మండలి ప్రభుత్వాన్ని కోరుతోంది.

# ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి!!

- విద్యార్థుల కోసం కాషాయ పోరాటం
- స్టూడెంట్స్ భవిష్యత్తుతో చెలగాటం వద్దు
- పోస్టర్ ఆవిష్కరించిన కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి జూలై 27 (వార్తాప్రభ):**తెలంగాణలో విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న "ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి" ఉద్యమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించి ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం బీజేపీ ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడుతుందని, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఉద్యమాన్ని విజయవంతం చేయాలని




పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనీ ప్రసాద్, కో-ఇంచార్జ్ సిలారపు కళ్యాణ్, సుభాష్, భూమయ్య, లక్ష్మణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 270 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు

**పరిశీలించిన ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**కొంపల్లి--బహదూర్‌పల్లి, గండిమైసమ్మ--మియాపూర్ ప్రధాన రహదారుల విస్తరణ**
**నాణ్యతా ప్రమాణాలతో గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**







**కుత్బుల్లాపూర్, జూలై 27, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో రూ. 270 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపడుతున్న ప్రధాన రహదారుల అభివృద్ధి, విస్తరణ పనులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొంపల్లి--బహదూర్‌పల్లి రహదారి విస్తరణకు రూ. 130 కోట్లు, గండిమైసమ్మ--మియాపూర్ రహదారి నిర్మాణానికి రూ. 140 కోట్లు కేటాయించి పనులు చేపట్టారు. బౌరంపేట్ మార్గంలో జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలంగా అటవీ శాఖ అనుమతులు రాక ఈ ప్రధాన రహదారుల విస్తరణ పనులు నిలిచిపోయాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక శ్రద్ధ వహించి అటవీ అనుమతులను వేగవంతంగా సాధించి పనులను ప్రారంభించామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషితో ఈ రహదారుల పనులు వేగవంతమయ్యాయని కొనియాడారు. రహదారి నిర్మాణ పనులను ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత నిర్మాణ అధికారులను మంత్రి ఆదేశించారు. అటవీ, రెవెన్యూ మరియు రోడ్లు-భవనాల శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ రహదారుల విస్తరణ పూర్తయితే కొంపల్లి, బహదూర్‌పల్లి, గండిమైసమ్మ, బాచుపల్లి, మియాపూర్ ప్రాంతాల మధ్య రవాణా కష్టాలు, వాహనాల రద్దీ గణనీయంగా తగ్గి ప్రజలకు సురక్షిత ప్రయాణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ కమిషనర్, మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ పాల్గొన్నారు. అలాగే మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, విభాగాల అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ, ఎన్ఎస్‌యూఐ, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# హైదరాబాద్

## 29న సాయిబాబా గురుపూర్ణిమ వేడుకలు!!

**సాయి అర్చనకు భక్తులకు ఆహ్వానం**
**ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్**

**పెద్దపల్లి జూలై 27 (వార్తాప్రభ):**రామగుండం రైల్వే స్టేషన్ ఏరియాలోని శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో ఈ నెల 29వ తేదీ బుధవారం గురుపూర్ణిమ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ఉదయం 9.30 గంటలకు సామూహిక దంపతులచే సాయి అర్చన పూజలు నిర్వహించనుండగా, ఉదయం 10.30 గంటలకు భక్తుల సమక్షంలో పాలాభిషేకం, పూలాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి నిర్వహించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు. ప్రతి ఏడాది గురుపూర్ణిమ సందర్భంగా జగద్గురు శ్రీ దత్తాత్రేయ స్వామి అవతారంగా భావించే శ్రీ సాయినాథుడికి ప్రత్యేక పాలాభిషేకం, పూలాభిషేకం, పుణ్యపూజ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు పూజారి రాంపల్లి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్నాయి. ఈ పవిత్ర వేడుకల్లో భక్తులు సకుటుంబ సమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేసి, శ్రీ షిర్డి సాయిబాబా వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కలవేణి మల్లేశ్ భక్తులను సాదరంగా ఆహ్వానించారు.

## ఢిల్లీలో పెద్దపల్లి అభివృద్ధి చర్చలు!!


**కేంద్ర మంత్రులతో మంత్రి వివేక్, ఎంపీ భేటీ**
**తాడిచెర్ల బొగ్గు బ్లాక్ పనులు త్వరగా ప్రారంభం చేయాలని విజ్ఞప్తి**



**పెద్దపల్లి జూలై 27 (వార్తాప్రభ):**ఢిల్లీ పర్యటనలో తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల సాధనకు రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనులు, భూగర్భ శాఖల మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కీలకంగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలోని పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డా. మన్సుఖ్ మాండవీయ, కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయ పారిశ్రామికత శాఖ మంత్రి జయంత్ చౌదరి, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిలతో ప్రత్యేకంగా సమావేశమై తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా ఉపాధి అవకాశాలను మరింత విస్తరించేందుకు కేంద్రం నుంచి ప్రత్యేక సహకారం అందించాలని కోరారు. యువతకు ఆధునిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గనుల రంగం అభివృద్ధితో పాటు మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు, నిధులు అందించాలని కోరారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి కేంద్ర-రాష్ట్ర సమన్వయం మరింత బలోపేతం కావాల్సిన అవసరాన్ని ఈ సమావేశాల్లో ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర మంత్రులు సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణ అభివృద్ధి, ఉపాధి కల్పన, పారిశ్రామిక ప్రగతి, గనుల రంగ విస్తరణ వంటి అంశాల్లో కేంద్ర సహకారం పెంపుపై ఈ భేటీలు కీలకంగా మారాయి. ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## విద్యావ్యవస్థ నిర్మాణంలో విజయవంతంగా ఇది తొలి అడుగు..

**- కాంగ్రెస్ యువనేత మార మోని శ్రీశైలం యాదవ్**




**హైదరాబాద్, జూలై 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడానికి ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు/ జూబ్లీ హిల్స్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ స్వాగతించారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ విద్యా వ్యవస్థ లోపాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమానికి ఫలితంగా విజయవంతంగా దీనిని ఆయన అభివర్ణించారు. దేశంలోని విద్యా వ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చి ధైర్యంగా పోరాడిన యువతకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన పట్టుదల ఐక్యతను చూసి కేంద్ర ప్రభుత్వం దిగొచ్చిందని వారి ఉద్యమ స్ఫూర్తి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ నిర్ణయంతో ఆయన దేశ విద్య వ్యవస్థలో పారదర్శకతమైన సమూలమైన సంస్కరణలు వస్తాయని ఆశిస్తూ ఇకపై దేశంలో కానీ రాష్ట్రంలో కానీ పేపర్ లీకేజీలు ఘటన చోటు చేసుకుంటే ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఆ మంత్రిత్వ మంత్రిని తొలగించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇకనైనా ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు.